1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం ఆగస్టు 08, 2024 www.navatelangana.com

వైద్య సేవలు అంకిత భావంతో అందించాలి

- డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వాస్పత్రికి వచ్చే రోగులకు అంకితభావంతో సిబ్బంది వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రులకు వచ్చే రోగులు పూర్తి నమ్మకంతో వస్తారని వారికి ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి బడుగు శ్రీరాములు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికులు తప్పనిసరిగా సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు పొందాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కార్మికులు తప్పనిసరిగా సంక్షేమ బోర్డు గుర్తింపు కార్డు పొంది ఉండాలని సీఐటీయూ జిల్లా నాయకులు బిఎం నాయుడు, బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు మంద రాజు కోరారు ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కళ్యాణ్ కుటుంబానికి పెయింటింగ్ కార్మికులు విరాళాలు సేకరించి 7500 , లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.2500 మొత్తం 10 వేలు నగదును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం భవిష్యత్తులో బలమైన పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దేవయ్య, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లింగయ్య, బిల్డింగ్ పెయింటింగ్ కార్మికులు అజహర్, యాదగిరి, బాల ధనంజయ నాయుడు, అన్వర్, రమేష్, డి రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

5కోట్లు అప్పిస్తామని నమ్మించి...
60 లక్షలు లూటీ

- మిర్యాలగూడలో ఘరానా మోసం....
- 24గంటల్లో డబ్బు రికవరీ చేసిన పోలీసులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

అప్పుకోసం వచ్చిన రుణ బాధితునికి అప్పు ఇవ్వక పోగా అతని వద్ద నుంచే రూ.60లక్షలు కొల్లగొట్టిన ఘరానా మోసం బుధవారం మిర్యాలగూడలో వెలుగు చూసింది. మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మోసం జరిగిన తీరును విలేకరుల సమావేశంలో వెల్లడించారు. హైదరాబాద్ లోని చందానగర్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ సమీర్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపార లావాదేవీలకోసం అత్యవసరంగా 5 కోట్ల నగదు అవసరం పడ్డాయి. దీంతో శ్రీకాంత్ అనే మధ్యవర్తి ద్వారా పట్టణంలోని గాంధీనగర్ చెందిన కండేల గణేష్, మల్లిఖార్జున్‌లను సంప్రదించారు వారు రూ.5 కోట్లు అప్పు ఇచ్చేందుకు ఒప్పుకున్నారు. సమీర్‌ని నమ్మించేందుకు ముందస్తుగా జులై 31న రూ. 90 లక్షల నగదు ఇచ్చి అతని వద్ద నుండి బ్లాంక్ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఇంటి కాగితాలు తీసుకున్నారు. మిగతా సొమ్ము కోసం బాధితుడు సమీర్ అప్పిచ్చిన గణేష్, మల్లిఖార్జున్‌లను సంప్రదించగా...వారు మొదటగా తామిచ్చిన రూ.90లక్షలతో పాటు 5కోట్ల రూపాయలకు రూ.60 లక్షల వడ్డీ తీసుకొని మిర్యాలగూడ రమ్మని సూచించారు. దీంతో రియల్టర్ సమీర్ తన వ్యాపార భాగస్వాములతో కలిసి రూ. కోటిన్నర నగదు తీసుకుని ఈ నెల5న మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ లో ఉన్న వీరన్న ఇంటికి వచ్చారు. అప్పటికే పథకం ప్రకారం వీరన్న ఇంటి వద్దకు వచ్చిన గణేష్, మల్లిఖార్జున్ అతని సన్నిహితులు విజయ్, రాజు, గంగమ్మ, అనుపమ, వెంకటమ్మ, వీరమ్మలు తాము వడ్డీగా ఇచ్చిన రూ.90 లక్షల నగదును సమీర్ నుంచి తీసుకొని చెక్కులు, ప్రాంసరీ నోట్లు, ఇంటి కాగితాలు తిరిగి ఇచ్చారు. ఆ తర్వాత సమీర్ అతని స్నేహితులు తమకు అప్పుగా ఇస్తానన్న రూ.5 కోట్ల గురించి అడగగా....వడ్డీ రూపంలో ఇస్తానన్న రూ.60 లక్షలు చూపించమని కోరారు. రూ. 60 లక్షల నగదు సంచిని చూపుడుతుండగా హఠాత్తుగా నిందితులు కండేల గణేష్, మల్లికార్జున్, విజయ్, రాజులు మిగతా వారితో కలిసి దాడి చేసి కొట్టి వారి వద్దనున్న రూ.60 లక్షల బ్యాగు దోచుకుని పారిపోయారు. తేరుకున్న సమీర్ అతని స్నేహితులు వెంబడించగా గంగమ్మ, అనుపమ, వీరమ్మ, వెంకటమ్మలు వారి పై రాళ్లతో దాడి చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు డీఎస్పీ రాజశేఖర్ రాజు సీఐ లు సుధాకర్, నాగార్జునలతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయగా కండెల అనుపమ, కండెల వీరమ్మ, కండెల వెంకటమ్మ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి రూ.60లక్షలు నగదు ఒక కౌంటింగ్ మిషన్ రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో ఆరుగురు నిందితులు కండెల గణేష్ అలియాస్ ప్రవీణ్, మల్లికార్జున్, విజయ్, రాజు, వీరన్న, గంగమ్మ పరారిలో ఉన్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన శ్రీకాంత్ వివరాలు తెలియాల్సి ఉంది. నిందితులపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో గతంలో కేసులు నమోదు అయ్యాయి. 24గంటల్లో నిందితులను గుర్తించి వారి వద్ద నుంచి రూ రూ.60లక్షల నగదు రికవరీ చేసిన పోలీసులను ఎస్పీ, డీఎస్పీ రాజశేఖర్ రాజు అభినందనలు తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి
పైలెట్ ప్రాజెక్టు కింద తిరుమలగిరిసాగర్ ఎంపిక

- భూ సమస్యలపై రైతులతో ముఖాముఖి
- హాజరైన భూ పరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

భూ సమస్యలను పరిష్కరించేందుకు నల్గొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. బుధవారం మండలంలోనిచింతల పాలెం గ్రామంలో భూసమస్యల పరిష్కారం నిమిత్తం భూ సమస్యల రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రెవెన్యూ ప్రిన్సిపల్ కార్యదర్శి, భూ పరిపాలన చీఫ్ కమిషనర్ నవీన్ మిట్టల్‌హాజరయ్యారు. భూ సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించి రాష్ట్రానికి మార్గదర్శకంగా నిలిపేందుకు తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. మండలంలో మొత్తం 14 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, మొత్తం 11246 ఎకరాల విస్తీర్ణంలో భూములు ఉన్నాయని ,ఇందులో 1260 ఎకరాలు అటవీభవములు ఉన్నాయని, 3,931 ఎకరాలు మాత్రం ధరణిలో వచ్చిందని, ఇంకా సుమారు 7 వేల ఎకరాలు ధరణిలోకి రావాల్సిన అవసరంకలెక్టర్ నారాయణరెడ్డి వివరించారు. వివిధ భూ సమస్యలన్నీ మండలంలోని 7 గ్రామాలలో ఎక్కువగా ఉన్నందున తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు చెప్పారు. చింతలపాలెం గ్రామంలో సుమారు 6000 ఎకరాలకు పట్టాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని, అలాగే పట్టాలు ఇచ్చిన 3900 ఎకరాలలో ఉన్న బోగస్ పట్టాలను తొలగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీసీఎల్ కార్యాలయాధికారి లచ్చిరెడ్డి, ధరణి కమిటీ సభ్యులు,ప్రముఖ న్యాయవాది భూమి సునీల్ ,అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ ,డీఎఫ్ఓ రాజశేఖర్,భూ సమస్యల పరిష్కారాన్ని నియమించబడిన డిప్యూటీ కలెక్టర్ సుబ్రమణ్యం, ఆర్డీవో శ్రీనివాసరావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్,హరి,శ్రీనివాస శర్మ,దశరథ్ నాయక్,తిరుమలగిరి డి టి ఖాదర్ ,,జంగాల కష్టయ్య,జవహర్ లాల్, ఆయా మండలాల బందాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పట్టాలు లేనందున ఏవీ రావడంలేదు


మాజీ ఎంపీటీసీ పెదమాము కాశయ్య, చింతలపాలెం



తమ భూములకు పట్టాలు లేనందున రైతుబంధు ,రుణ మాఫీ ఎలాంటి లబ్దిరావడం లేదు, అందువల్ల భూమి సర్వే చేయించి నిజమైన వారికి పట్టాలివ్వాలి . అలాగే గ్రామంలోని సీతారామస్వామి ఆలయానికి సంబంధించి భూ సమస్య పరిష్కరించాలి. డొంక దారిని చూపించాలి.

పట్టాల్లేవు

- యల్లాల చిన్నరామయ్య , చింతలపాలెం



వదిలివేయబడిన భూములకు సంబంధించి తాము సాగు చేసుకుంటున్నాము, 5 దశాబ్దాల కాలంగా కబ్జాలో ఉన్నాము, కానీ పట్టాలు లేవు, ఎలాంటి రికార్డులు లేనందున రుణమాఫీ, రైతు భరోసా వంటివి రావటం లేదు వీటికి శాశ్వత పరిష్కారం చూపించాలి



బ్యాంకులు రుణాలివ్వడంలేదు

-మెరావత్ ముని నాయక్ ,నాయకునితండ

తమ భూములకు ఆధారాలు లేనందున బ్యాంకు రుణాలు, ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి అందటం లేదు. న్యాయమైన రైతులకు పట్టాలివ్వాలి.

రైతులకు న్యాయం చేయాలి

- అంగోత్ శ్రీను నాయక్ నాగార్జున పెట



"కొంతమందికి పట్టాలు ఉన్నాయి. కొంతమంది పోరంబోకు భూములు దున్నుకుంటున్నారు. కొంతమంది పేర్లు రికార్డులో చేర్చలేదు. రైతులకు న్యాయం చేయాలి.

పట్టాభూములా..కాదా

- బూడిద కొండల్ ,గోదుమదక



నేను ఇంటర్ వరకు చదువుకున్నాను. గ్రామంలో 10 ఎకరాల పొలం ఉంది.పొలం కోసమే చదువు వదిలేసి గ్రామానికి వచ్చాను. సర్వేనెంబర్ 22, 222,223 లో మా పొలాలు ఉన్నాయి. సర్వే చేసి అవి పట్టా భూముల లేక ప్రభుత్వభూముల్లో చెప్పాలి.

నిజమైన రైతులను గుర్తించి పట్టాలివ్వాలి

- సపావత్ శ్రీకాంత్ , సపావట్ తండ



గతంలో ప్రభుత్వం తమకు పట్టభూమిఇచ్చింది. గత ప్రభుత్వ హాయంలో రద్దు చేశారు.ధరణిలో తమ పేర్లు రాలేదు. భూమిలేని వారికి పట్టాలు ఉన్నాయి ,వారికి రైతుబంధు, రైతు బీమా అన్ని ఇస్తున్నారు. నిజమైన రైతులను గుర్తించి పట్టాలు ఇవ్వాలి.

అటవీభూమి అని ఇబ్బందులు పెడుతున్నారు

- మారయ్య గోదుమడక, నెల్లికల్ గ్రామ రైతు



"తమకు పట్టాలు ఉన్నాయి, కాసర పహానిలో పేరు ఉన్నప్పటికీ పొలం సాగు చేసుకునేందుకు వెళితే అటవీ శాఖ అధికారులు అటవీ భూమి అని ఇబ్బందులు పెడుతున్నారు. తమ సమస్యకు పరిష్కారం చూపించాలి.

నాడు క్విట్ ఇండియా నేడు క్విట్ కార్పొరేట్

- 9,14 న నిరసన కార్యక్రమాలు
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ్ కలెక్టరేట్



కార్పొరేట్ల అనుకూల బిజెపి ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ అనే నినాదంతో ఆగస్టు 9న వాడవాడలా నిరసనలు తెలియజేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆ సంఘం నల్గొండ జిల్లా కమిటీ సమావేశం దొడ్డి కొమరయ్య భవన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో విదేశీయులను తరిమికొట్టడం కోసం క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని, ఆ ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ శక్తులన్నీ ఈ దేశం నుండి వెళ్లిపోవాలని, కార్మికుల హక్కులు కాపాడుకోవడం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ నెల 9న సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మికులందరూ నిరసనలు తెలియజేయాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులు పోరాడి తెచ్చిన స్వాతంత్ర్యాన్ని నేడు కార్పొరేట్ల పాలు చేస్తున్న విధానాన్ని వివరిస్తూ ఈ నెల14 రాత్రి కార్మికుల జన జాగరణ ఆటపాట కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఈ నెల 8,9 రెండు రోజులు కేరళ వయనాడు వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించి పంపించాలన్నారు. ఈ నెల 8న గ్రామపంచాయతీ కార్మికుల ఒకరోజు సమ్మె ఈ నెల 13న మధ్యాహ్న భోజన కార్మికుల ఎంఈఓ ఆఫీసుల ఎదుట ధర్నాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డబ్బికార్ మల్లేష్, అవుత సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, చింతపల్లి బయన్న, కానుగు లింగస్వామి, జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణాచారి, జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, అద్దంకి నరసింహ, భీమ గాని గణేష్, పోలే సత్యనారాయణ, దయానంద్, బషీర్ జేరిపోతుల దనుంజయ గౌడ్, వరికుప్పల ముత్యాలు, నలపరాజు సైదులు, సలివోజు సైదాచారి, పల్లె నగేష్, బొంగురాల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల డబ్బులు
29లక్షలు కాజేసిన సీఎస్పీ నిర్వాహకుడు

నవతెలంగాణ- చిట్యాల



మహిళా సంఘాలకు చెందిన డబ్బులు రూ.29లక్షలా 80వేలు ఎస్ బీ ఐ బ్యాంక్ సీఎస్పీ(కస్టమర్ సర్వీస్ పాయింట్) నిర్వాహకుడు కాజేసిన వైనం చిట్యాలలో బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి .. పట్టణంలోని ఎస్ బీఐ బ్యాంకు సమీపంలో చౌటుప్పల్ కు చెందిన వెంకటేష్ సీఎస్పీ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. కాగా ఆ సెంటర్లో మండలంలోని పెద్దకాపర్తి, ఆరేగూడెం, పిట్టంపల్లి గ్రామాలకు చెందిన ఎస్ఎఫ్‌జీ సంఘాల మహిళలు తాము తీసుకున్న రుణాలను తిరిగి నెలవారిగా చెల్లించేందుంకుగాను వచ్చి ప్రతి నెలా డబ్బులు చెల్లించి వెళుతుంటారు. కాగా ఇటీవల పెద్దకాపర్తి గ్రామాలకు చెందిన ఓ సంఘం సభ్యురాలు తమకు తిరిగి రుణం కావాలంటూ సెర్ప్ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ) కార్యాలయంతో పాటు బ్యాంకులో సంప్రదించింది. దీంతో ఆమె బ్యాంకు లావాదేవిలను పరిశీలించిన బ్యాంకు సిబ్బంది ఆమె సంఘం గతంలో తీసుకున్న రుణానికి చెల్లించాల్సిన డబ్బులు పెడింగ్లో ఉన్నట్లు గుర్తించి రుణంను ఇవ్వటం కుదరదని తెలిపారు. దీంతో తాము ప్రతినెల సంఘం డబ్బులను చిట్యాలలోని సీఎస్పీ సెంటర్లో ద్వారా చెల్లించినట్లు తెలిపారు. దీంతో సంఘాల డబ్బులు దుర్వినియోగం కావడంతో వెంటనే సెర్ప్ అధికారులు ఆరేగూడెం, పెద్దకాపర్తి, పిట్టంపల్లి గ్రామాల పరిధిలోని సుమారుగా 35 మహిళ సంఘాలకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలను పరిశీలించగా సుమారుగా రూ. 29 లక్షలా 80 వేలు దుర్వినియోగం అయినట్లు సెర్ప్, బ్యాంకు అధికారులు గుర్తించారు. జరిగిన డబ్బుల దుర్వినియోగంపై చిట్యాల సెర్ప్ ఏపీఎం పద్మను వివరణ కోరగా మహిళ సంఘాల డబ్బులను సీఎస్పీ సెంటర్ నిర్వాహకుడు దుర్వినియోగం చేసినట్లు తెలిపారు. దుర్వినియోగకరమైన డబ్బులను తిరిగి రికవరీ చేసేందుకు గాను ప్రయత్నిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు.

నకిరేకల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-నకిరేకల్

జనగామ పోలీస్ స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై జరిగిన దాడిని నిరసిస్తూ నకిరేకల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంగ సైదులు, సహాయ కార్యదర్శి నూకల మల్లేశం, ప్రతినిధులు ఎండి హఫీజ్, నర్సింగ్ విజయ్ కుమార్, సిహెచ్ నాగరాజు, వంగూరి వెంకన్న, వంగూరి శివ, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలి

- డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని, రెట్టింపు ఉత్సాహసంతో పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో పిహెచ్సి లోని సూపర్వైజర్లు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల తో సమావేశాన్ని ఏర్పాటు చేసి పలు విషయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడారు. గతంలో 15 నుండి 20 సంవత్సరాలు హెల్త్ అసిస్టెంట్‌లుగా పని చేసి ప్రస్తుతం సూపర్వైజర్ స్థానంలో ఉన్నారు. అందువల్ల రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని వారికి సూచించారు. మూమెంట్ రిజిస్టర్ రాసిన తర్వాతే టూర్ వెళ్లాలని ఆదేశించారు. ఆరోగ్య సేవల విషయంలో నల్లగొండ జిల్లాను ముందు ఉంచాలని సూచించారు. పెండింగ్ పనుల కోసం డిఎంహెచ్ఓ కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవాల్సిన అవసరం లేదని, విషయాన్ని తెలియజేస్తే పని పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా మలేరియా అధికారి కళ్యాణ చక్రవర్తి, కార్యాలయ సూపర్డెంట్ గోవింద నాయక్ పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి మండల పరిధిలోని నక్కలపల్లి ఆవాస గ్రామమైన పెద్దబాయిగూడెంకు చెందిన గండికోట వెంకన్న ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహ, మాజీ ఉప సర్పంచ్ శ్రీపతి సైదులు ,నాయకులు భాషపాక రవి, గద్దపాటి సైదులు, గుత్తా కరుణాకర్ రెడ్డి, సత్తయ్య గౌడ్ ,సింగారపు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

వాయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

నవతెలంగాణ-చిట్యాల



కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ ప్రాంతంలో తుఫాన్ వరదలు వచ్చి అన్ని రకాలుగా నష్టపోయి, నిరాశ్రయులైన బాధితులను ఆదుకోవాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ కోరారు. పట్టణ కేంద్రంలో బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా వైద్యం, పరిపాలన సౌలభ్యం కోసం దేశంలో ఆదర్శంగా నిలిచిన కేరళ రాష్ట్రంలో ఇటీవల తుఫాన్ వరదల వల్ల వందలాది మంది చనిపోయారన్నారు. తమవంతుగా ఆర్థిక సహాయం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం (ఐద్వా) చిట్యాల మండల నాయకురాలు బొడ్డు లక్ష్మి, జిట్ట రమాదేవి, బొలుగూరి రాధిక, యాదమ్మ,బోడ పద్మశిల్ప, ఉమా, మంజుల, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

8న అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

దళిత వ్యతిరేక బడ్జెట్ పెట్టినందుకు నిరసనగా కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగునాగార్జున బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి దళిత సంఘాల నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

స్వచ్ఛదనం - పచ్చదనం అందరి బాధ్యత

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ నియోజకవర్గాన్ని స్వచ్ఛదనంగా-పచ్చదనంగా మార్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు, తుంగపాడు గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలను, గ్రామాలను స్వచ్ఛదనంగా, పచ్చదనంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహిస్తున్న ఈ ఐదు రోజుల కార్యక్రమంలో అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలందరు సమన్వయం చేసుకోని బాధ్యతగా పనిచేయాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో విష జ్వరాలను అధికారులు కట్టడి చేయాలన్నారు. అనంతరం మొక్కలను నాటడం వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరించారు. అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంచుగంట్ల లింగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ అరుణ బలరాం నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు మచ్చ వెంకన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్, విజయ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్లు ప్రమీల, నాగమ్మ, ఏ న్ మ్ శ్రీనివాస్, రహన్, ఆశ వర్కర్స్ పిరమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

యువత చెడు వ్యసనాల అలవాటు కాకుండా స్వయం శక్తితో ఎదగాలి అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీమా మొబైల్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచులు కొండయ్య స్రవంతి, పుల్లెంల అచ్చాలు,స్వామి గౌడ్, రేగట్టే నరసింహారెడ్డి సత్తయ్య, పట్టణ అధ్యక్షులు భరత్, షాప్ యజమాని ఏ భీమయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆఫీసు జోలికొస్తే సహించేదిలేదు

- రేవంత్ మెప్పు పొందేందుకే కోమటిరెడ్డి వింత చేష్టలు
- విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండలో బీఆర్ఎస్ ఆఫీసును కూల్చేస్తాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పదేపదే అనే మాటలను ఇక ఆపాలని, పార్టీ ఆఫీసు జోలికి వస్తే సహించేది లేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం నల్లగొండలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమిలోనే బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మించినట్టు తెలిపారు. పార్టీ ఆఫీసు కోసంప ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించలేదనే విషయాన్ని కోమటిరెడ్డి గ్రహించాలన్నారు. 'మీ కాంగ్రెస్ పార్టీకి ఆఫీసు లేకపోతే మీరు కూడా భూమి ప్రభుత్వం నుంచి కేటాయించుకొని నిర్మించుకోండి కానీ ఇతర పార్టీ ఆఫీసుల మీద పడి కూల్చేస్తాం' అనే మాటలు మాట్లాడడం సరికావన్నారు. తాము చంద్రబాబు రేవంత్ రెడ్డిల తొత్తులం కాదన్నారు.. అలాంటి వారికి భయపడే



ప్రసక్తే లేదన్నారు. తామంతా తెలంగాణ ఉద్యమకారులమన్నారు. 30 ఏండ్లు మీరు రాజకీయంలో ఉండి నల్లగొండలో కనీసం పార్టీ ఆఫీసు నిర్మించుకోలేదన్నారు. కార్యకర్తలు మొత్తం ఇంటి చుట్టూ తాబేదారులుగా తిరగాలనే ఆలోచనతోనే పార్టీ ఆఫీసు కూడా నిర్మించకుండా ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే బీఆర్ఎస్ పార్టీపై మాటల తూటాలు పేల్చుతున్నారని ,మీరు ఏందో నల్లగొండ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సైతం ఢిల్లీలో భూమి ఇస్తే అక్కడ ఆఫీసు నిర్మాణం చేశామని, కానీ రాష్ట్రంలో ఎందుకు బీఆర్ఎస్ పార్టీ ఆఫీసుల మీద పడ్డారని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో మీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల నుంచి మీకు బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్ పై విమర్శలు ఆపి రాష్ట్ర ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, అది వీడి పార్టీ ఆఫీసును కూల్చాలని బిఆర్ఎస్ పార్టీ వాళ్లపై విమర్శలు చేయాలని ఆలోచిస్తే మాత్రం ప్రజల నుంచి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కనగల్ పీఏసీఎస్ చైర్మెన్ తోటి శ్రీనివాస్, ఎస్ కె. లతీఫ్, పోలే వెంకటాద్రి, కర్నాటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-చిలుకూరు

గ్యాస్ సిలిండర్ పేలి ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన బుధవారం మండలంలోని పాత కొండాపురం గ్రామంలో చోటు చేసుకున్నది. ఇంటి యజమాని మేరిగా గురవయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 9 గంటల ప్రాంతంలో ఇంట్లో వంట వండేందుకు గ్యాస్ సిలిండర్ ఆన్ చేసి వెలిగించే సమయంలో ఒకపక్క గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు అంటుకోవడంతో ఇంట్లో ఉన్న తమ కోడలు మేరిగా శిరీష కొడుకు మేరిగా గోపాల్‌లకు తీవ్ర గాయాలు కావడంతో బంధువులు హుటా హుటానా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రభుత్వ డాక్టర్లు ఫస్ట్ ఎయిడ్ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు కోదాడ వైద్యులు తెలిపారు గ్రామంలో మొదటిసారిగా గ్యాస్ పేలి గాయాల పాలైన వారిని గ్రామ ప్రజలు తండోపతండాలుగా వచ్చి పరామర్శించారు.

డీఐఈఓగా భానునాయక్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి (డిఐఈఓ)గా వి. భానునాయక్ బుధవారం జిల్లా కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల ఇంటర్ విద్యా అధికారులు ప్రకటించిన డిఐఈఓ బదిలీలలో భాను నాయక్ జిల్లాలో సీనియర్ ప్రిన్సిపల్ కావడంతో ఆయనను నియమించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న జానపాటి కృష్ణయ్య కార్యాలయంలో భాను నాయక్ కు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రిన్సిపల్ పి యాదయ్య, డి పాండయ్యతో పాటు టి జి జె ఎల్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, జి శ్రీనివాస్, జి. జె. ఎల్. ఎ అధ్యక్షుడు మద్దిమడుగు సైదులు, అధ్యాపకులు విడిఎస్ ప్రసాద్, రమేష్, వెంకన్న, శ్రీనివాసులతో పాటు మాజీ డిఐఈ ఓ రుద్రంగి రవి, అధ్యాపకులు అశోక్ రెడ్డి, హేమ్లా నాయక్, నవీన్, రవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ప్రత్యేక' పాలనలో.. పడకేసిన పారిశుధ్యం



- నిర్లక్ష్యంగా ప్రత్యేక అధికారుల పాలన
- పారిశుధ్యలోపంతో రోడ్లపైనే మురుగు
- పొంచిఉన్న సీజనల్ వ్యాధులు.. ప్రజల్లో భయాందోళన



నవతెలంగాణ-చింతలపాలెం

ప్రత్యేక అధికారుల పాలనలో మండల కేంద్రంతో పాటూ మండల పరిధిలోని గ్రామాలలో పారిశుధ్యం పడకేసింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో రోడ్డు పక్కన చెత్తాచెదారంతో అపరిశుభ్రంగా మారింది. దీంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని గ్రామస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్తులు ఉపయోగించిన చెత్తచెదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్నీ ఒకే చోట కాలువలో పడేయడంతో డంపింగ్ యార్డును తలపిస్తోంది. చెత్తను రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తోంది. ఈ రోడ్డు గుండా రాకపోకలు సాగించే స్థానిక గ్రామస్తులు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్ష కాలంలో పెద్ద వర్షాలు కురుస్తు ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు మరింత వద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని గ్రామస్తులు భయ పడుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి గ్రామంలో పేరుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో ఎటు చూసినా మురుగు నీరు స్తంభించిపోయింది. ప్రధాన రహదారులపై డ్రెయినేజీ ప్రవహిస్తోంది. ఆ నీటిలోనే గ్రామస్తులు రాకపోకలు సాగిస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు నానా అవస్థలు పడుతున్నారు. అసలే సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణలో గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారటంపై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవటంతో నీరంతా రోడ్ల మీదకే చేరుతుంది. మురుగు పచ్చగా మారి దోమలు వృద్ధి చెందటంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదని, ఇటీవల కురిసిన వర్షాలకు తమ బాధలు వర్ణనాతీతమని కనీసం బ్లీచింగ్ కూడా చల్లటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ కి వచ్చే అధికారులు గ్రామం లోపలకు రాకుండా అటు నుంచి అటే వెళ్లిపోతున్నారు. తమ బాధలు ఎవరికీ పట్టడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో డ్రెయిన్లు తవ్వకంతో పాటు మురుగు నిల్వ లేకుండా చూడాలని కోరుతున్నారు.

రోడ్లన్నీ నీటితో మునిగి డ్రెయినేజీలా మారాయి: శివ నాయుడు-దొండపాడు



వర్షపు నీటితో రోడ్లన్నీ జలమయమయ్యి ప్రధాన రహదారి డ్రెయినేజీలా మారింది. మా దొండపాడు గ్రామంలోని ఆదర్శ కాలనిలో ప్రధాన రహదారి జలమయమై గ్రామస్తులు నడవడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇంటి పన్ను కట్టించుకునే గ్రామపంచాయతీ అధికారులకి గ్రామ సమస్యలతో సంబంధం లేదా, కేవలం ఇంటి పన్ను కట్టించుకోవడమేనా లేక అభివృద్ధి ఏమైనా చేసేది వుందా అని అధికారులని ప్రశ్నించారు.

పారిశుధ్య సమస్యలు ఒక్కొక్క వీధి నుండి పరిష్కారిస్తున్నాము: ఎంపీడీఓ పవన్ కుమార్



పారిశుధ్య సమస్యలు ఆయా గ్రామాల్లో ఉన్నాయని వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక్కొక్క గ్రామంలో ఒక్కొక్క వీధి నుండి డ్రెయినేజీ తవ్వాకాలు, రోడ్లపై మురుగు నీరు గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం జరుగుతుంది. రోడ్లపై, డ్రెయినేజీ దగ్గర బ్లీచింగ్ వేయడం జరుగుతుందని తెలిపారు.



వారంక్రితం వెలవెల.. నేడు గలగల

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రకృతి సహకరిస్తే ఏదైనా జరుగుతుంది. వారంరోజుల క్రితం మట్టపల్లివద్ద కృష్ణానది వెలవెలపోయి కనిపించంది. నేడు గలగలా కృష్ణమ్మ పరుగులు తీస్తూ నిండుగా మారింది. పదిరోజుల క్రితం వరకు సాగర్ నిరంతుందా లేదా వ్యవసాయం సాగుతుందా లేదా అని రైతులు ఆందోళనలో ఉన్నారు. కృష్ణా బేసిన్లో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు మొత్తం నిండి రెండు రోజుల్లో సాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండటంతో ఎడమ కాలువకు నీటి విడుదల చేశారు. ఆ వెంటనే 22 సాగర్ గోట్లెత్తి 3 లక్షల 35 క్యూసెక్కుల నీటిని పులిచింతల ప్రాజెక్టు వైపు వదులుతున్నారు. పులిచింతల ప్రాజెక్టు నీటి సామర్థ్యం 45.75 టీఎంసీల ఉండగా, నేటి వరకు 33.80 టీఎంసీలు వరకు చేరింది. వరదఉధృతి కొనసాగుతుండడంతో పులిచింతల ప్రాజెక్టు నుండి ఐదు గేట్లు ఎత్తి 96వేల క్యూసెక్కులు, పవర్ ప్లాంట్ ద్వారా 10 వేల క్యూసెక్కుల నీటిని కృష్ణా బ్యారేజ్‌కు వదులుతున్నారు. వరద ఉధృతి ఇలానే కొనసాగితే ఎఫ్ఆర్ఎల్ లెవెల్ దాటే పరిస్థితి నెలకొంది. కృష్ణానది నిండుకుండలా ఉండడంతో కృష్ణ బేసిన్లోని 20 కిలోమీటర్ల మేర భూగర్భ జలాల పెరిగి బోర్లు, బావులలో నీరు సమృద్ధిగా ఉంటుందని రైతులు అంటున్నారు. నిన్నటి వరకు గ్రామాల్లో సైతం ఇండ్లలోని బోర్లు ఎండిపోయిన దుస్థితి నెలకొంది. ఒక్కసారిగా కృష్ణా నది నిండడంతో ప్రజలు ఆనందోత్సవాల్లో ఉన్నారు.

ఒత్తిడి నుంచి బయటపడేందుకు క్రీడలు దోహదం

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

నవతెలంగాణ కోదాడరూరల్



ఒత్తిడి నుంచి బయటపడేందుకు, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కోదాడ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్యాలు అన్నారు. బుధవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కోదాడ బర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడా పోటీలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ఆర్ కే మూర్తి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, జనరల్ సెక్రటరీ చింతకుంట్ల రామిరెడ్డి, కోదురు వెంకటేశ్వరరావు, దొడ్డ శ్రీధర్, హేమలత, ధనలక్ష్మి నాగుల్ పాషా, సిలువేరు వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వరరావు, ఈదుల కృష్ణయ్య, ఉయ్యాల నరసయ్య, రహీం, కోదండపాణి పాల్గొన్నారు.

కోదాడ వాసికి ఏఈఈ ఉద్యోగం

నవతెలంగాణ-కోదాడరూరల్

టీజీపీఎస్సీ ఈటీవల ప్రకటించిన ఫలితాల్లో కోదాడ పట్టణానికి చెందిన బచ్చు సుస్మిత నీటిపారుదల శాఖలో ఏఈఈగా ప్రభుత్వ కొలువుకు అర్హత సాధించింది. తల్లిదండ్రులు బచ్చు హనుమంతరావు, ఝాన్సీ రాణిల ప్రోత్సాహంతో సర్కారు కొలువే లక్ష్యంగా కష్టపడింది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాను ఉద్యోగం సాధించానని కూతురు సుష్మిత తెలిపారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

నవతెలంగాణ-మునగాల

నేడు కోదాడలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఆరెరామ కృష్ణారెడ్డి, సోమపంగు జానయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ కేటాయింపులు. వ్యవసాయ కార్మికులవాటా. కనీస వేతన చట్టం అమలుపై రౌండ్‌టేబుల్ సమావేశంలో చర్చించనున్ననట్లు తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి కోదాడ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కేరళ వరద బాధితుల సహాయార్థం నిధుల సేకరణ

నవతెలంగాణ-తుంగతుర్తి



కేరళలో వయనాడులో ఇటీవల సంభవించిన ప్రకృతి విపత్తులో సర్వం కోల్పోయిన బాధితుల కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిధుల సేకరణ చేశారు. ఈ మేరకు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మాట్లాడుతూ కేరళలో సంభవించిన విపత్తును జాతీయ విపత్తుగా పరిగణించి నష్టపోయిన కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. ఇలాంటి సమయంలో బాధితులకు అండగా నిలిచి మానవత్వాన్ని ప్రదర్శించాలన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో బాధితుల సహాయార్థం కోసం నిధిని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు ముత్తయ్య, ఓరుగంటి అంతయ్యతో పాటు కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వాయినాడ్ వరద బాధితులకు అండగా ఉందాం

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



కేరళ రాష్ట్రంలోని వాయినాడ్ వరద బాధితులకు అండగా ప్రతి ఒక్కరూ ఉండాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు బుధవారం పట్టణంలో వరద బాధితులకు సహయ నిధి కోసం విరాళాలు సేకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. దేశంలోనే ఎంతో ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రంగా ఉన్న కేరళ రాష్ట్రం నేడు వరదలతో అతలాకుతలం అయ్యిందని, 430 మంది పైగా చనిపోయారని వందలాది మంది ఆచూకీ గల్లంతు అయ్యారని పేర్కొన్నారు.వేలాది మంది నిరాశ్రులయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం ఈలాంటి విపత్కర పరిస్థితుల్లో రాష్ట్రాలకు అండగా ఉండాల్సిన సందర్భాన్ని మరచి ప్రతి పక్ష ప్రభుత్వాల పట్ల సానుభూతి తెలిపేందుకు కూడా వెనుక ఉండడం అన్యాయం అన్నారు. అనేక సందర్భాలలో కేరళ రాష్ట్రం పకృతి విలయతాండవం చేయడం వల్ల ప్రజల ప్రాణ నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. కేరళ వామ పక్ష ప్రభుత్వముతో పాటు యావత్ ప్రజలు కదిలి సేవాకార్యక్రమాలు చేస్తున్నారని నెమ్మాది తెలిపారు.కేరళ రాష్ట్రం లోని వాయినాడ్ బాధితులకు సంఘీభావం ప్రకటించి విరివిగా విరాళాలు అందించిన వారికి సీఐటీయూ జిల్లా కమిటి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు వి సాయికుమార్, పిండిగా గోపి, కోడి ఎల్లయ్య, ప్రవీణ్ రెడ్డి, నవీన్ లక్కపాక, నెమ్మాది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయులు



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

పాఠశాలల్లో విద్యార్థుల నిష్పత్తికి అణుగునంగా ఉపాధ్యాయుల సర్దుబాటుకు అందరూ సహకరించాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల రోజువారి హాజరు మెరుగుపరచుకోవాల్సిన ఆవశ్యకత ఉందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మండల విద్యాధికారులు, కోఆర్డినేటర్లు, మండల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రెండో జత ఏకరూప దుస్తులు విద్యార్థులకు వారం రోజుల్లో అందజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా చేపట్టే మైనర్ రిపేర్లు సకాలంలో పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. జాలి ఫోనిక్స్ అనే స్వచ్ఛంద సంస్థతో ఒప్పందం చేసుకొని జిల్లాలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మూడు, నాలుగు విడతలుగా, మూడు రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారని, ఈ శిక్షణలో ఆంగ్ల భాషా పదాలను ఎలా ఉచ్చరించాలి అనేది సులువుగా విద్యార్థులు నేర్చుకోగలుగుతారని దీనివలన విద్యార్థులు సులువుగా ఆంగ్లభాషలోని పదాలను ఎలా ఉచ్చరించాలో నేర్చుకోగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ అశోక్ కుమార్, కోఆర్డినేటర్లు ,మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

రామస్వామి మృతి పార్టీకి తీరని లోటు



- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు నిమ్మరపోయిన రామస్వామి మృతి పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బురకచర్ల గ్రామంలో రామస్వామి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు .ఆయన మృత దేహన్ని సైదులు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ పార్టీకే ప్రజా సంఘాల తరపున నిలబడి ప్రజల పక్షాన అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారూ సంతాపం తెలిపిన కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే సత్యనారాయణ కొండ రాములు గ్రామ శాఖ కార్యదర్శి కొండ భాస్కర్ పార్టీ నాయకులు కొండ శ్రీరాములు పల్ల మరియమ్మ జెర్రిపోతుల లచ్చమ్మ ధరావత్ రామ్మూర్తి గుగులోత్ కృష్ణ రావుల నర్సమ్మ కొండ నిర్మల సీమ జయమ్మ వీరమ్మ వాడగల రామచంద్రు కొచ్చర్ల జాన్ వెస్లీ పంతంగి గోపాలు పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతే లక్ష్యం

- మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా పని చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. స్వచ్ఛత-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక 9,48,47 వార్డులలో కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలు గుంటలు పూరించడం,రోడ్లు ఊడ్చడం లాంటి కార్యక్రమాలను చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా 9వ వార్డులో కాలువలలో సిల్ట్ తీసిన అనంతరం 48 వ వార్డులో కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో కూరగాయల మార్కెట్లో రోడ్లను శుభ్రంగా పూడ్చారు.అదేవిధంగా 47 వ వార్డులో రోడ్లలో గల గుంటలను మట్టితో పూడ్చి రాకపోకలు జరిగే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ సత్య రావు, ఏఈ వరుణ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, సతీష్,టౌన్, హెల్త్ అసిస్టెంట్ సురేష్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సిహెచ్ శివప్రసాద్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఖమ్మంపాటి రేణు బాబు, బొల్లి శెట్టి మధు, మహిళా నాయకురాలు అంజమ్మ, కాంగ్రెస్ నాయకులు వేణు గోపాల్ ,వార్డ్ ఆఫీసర్లు, వార్డు జవాన్లు వెంకన్న, మల్లేష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


- సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు

నవతెలంగాణ-చివ్వెంల



సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ డీఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని దురాజ్ పల్లిలో ఉన్న ప్రతిష్ట ఫార్మసీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ క్రైమ్ పై ఏర్పాటు చేసిన ఈ సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సైబర్ ఫిర్యాదుకు టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా cybercrime.gov.in ని సంప్రదించాలని, పోలీస్ సహాయం కోసం డయల్ 100 కు సమాచారం అందజేయాలన్నారు. అనంతరం సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ యువత ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ లక్ష్మి నారాయణ, ఎస్సై కనక రత్నం, సిబ్బంది, కళాశాల ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములవ్వాలి



- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-చివ్వెంల

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గ్రామాలలో, పట్టణాలలో దోమల ద్వారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకుంటుందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన రైతు వేదిక ఆవరణలో మొక్క నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీధులు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ స్థలాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోడ్ల మీద గుంటలలో నీరు నిల్వ ఉండి దోమలు చేరుతాయని వాటి ద్వారా డెంగ్యూ, మలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని అన్నారు. కాబట్టి రోడ్ల మీద గుంటలు ఉంటే కంకర పొడితో పూడ్చాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండలంలో రైతు భీమా, పంట నమోదు, రైతు రుణమాఫీ గురించి మండల వ్యవసాయ అధికారులతో చర్చించి ఇంకా ఎవరైనా అర్హత ఉండి రుణమాఫి కానీ రైతుల వివరాలను పై అధికారులకు, బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ కూలీ డబ్బులు జమ అవ్వటం లేదని తెలపగా వెంటనే సమస్యని పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ సిబ్బందితో మాట్లాడి వీధులను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను సంరక్షించాలని, జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బోధకాలు వ్యాధితో బాధపడుతున్న వెంకులు, కరుణమ్మ తో మాట్లాడి మండల ప్రాథమిక హాస్పిటల్ కి వెళ్ళి డాక్టర్ తో మాట్లాడి సరిఅయిన చికిత్స, మందులు ఇప్పించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జగదీశ్ రెడ్డి, డి ఎ ల్ పి ఓ కె. నారాయణ రెడ్డి, ఎంపిడిఓ సంతోష్ కుమార్, ఎంపీఓ దయాకర్ , ఏపీఓ నాగయ్య, మండల వ్యవసాయ అధికారి ఆశ కుమారి, పంచాయతి కార్యదర్శి విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల నియంత్రణకు ప్రజలు సహకరించాలి

- అసిస్టెంట్ డైరెక్టర్ డా. పెంటయ్య

నవతెలంగాణ-కోదాడరూరల్

వీధి కుక్కల నియంత్రణకు పట్టణ ప్రజలు సహకరించాలని అసిస్టెంట్ డైరెక్టర్ డా. పెంటయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమములో వీధి కుక్కల నియంత్రణ యాజమాన్యంపై ప్రత్యేక కార్యక్రమాన్ని ఈనెల 8న నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా గురువారం పట్టణంలో మున్సిపాలిటీ సహకారంతో వీధి కుక్కలు, పెంపుడు కుక్కల సర్వే నిర్వహించబడును. కుక్కల నుండి రక్షణకు పలు సూచనలు చేశారు. 1.కుక్కను చెయినుతో కట్టినా, తీగల బోనులో ఉంచినా సరే దానికి దగ్గరగా వెళ్లరాదు, నడవరాదు. 2.నడుచుకుంటూ వెళ్లే సమయములో కుక్క మీదకు వస్తే, పరుగెత్తరాదు, కదలకుండా రాయిలాగా చేతులు బాడీకి ఆనించి నిలబడాలి. ఆ సమయములో కుక్క దగ్గరకు వచ్చి వాసన చూసి వెళ్లిపోతుంది. 3. కుక్క కళ్ళల్లోకి సూటిగా చూడరాదు. 4. కుక్క ఎదురుగా ఉన్నప్పుడు చూపు నేలవైపు ఉండాలి. 5. కుక్కలు అన్నం తినేటప్పుడు, పడుకున్నప్పుడు, వాటి పిల్లలతో ఉన్నప్పుడు డిస్టర్బ్ చేయరాదు. 6. పిల్లల తల్లి కుక్క వద్దకు అసలు వెళ్లరాదు. 7. కుక్క కరవడానికి వస్తే విధిలేని పక్షంలో బంతిలాగా ముడుచుకుని పడుకోవాలి, చేతులు వెనుకనుండి తలను కప్పి ఉంచి తలకు గాట్లు పడకుండా రక్షించులోవాలి. 8. అనుకోని పరిస్థితుల్లో కుక్క కరిస్తే గాయాన్ని ధారగా కారే నీటి టాప్ కింద పెట్టి శుభ్రపరచుకోవాలి. 9. గాయంపైన గట్టిగా అదిమి పట్టుకోవాలి. 10. వైద్యులను సంప్రదించి గాయాలకు చికిత్సతో పాటు, రేబీస్ నివారణ టీకా వేయించాలి. పట్టణంలో వీధి కుక్కల నియంత్రణకు మున్సిపాలిటీ వారి సహకారంతో నిపుణులతో కుక్కలను పట్టించి జిల్లా కేంద్రంలోని కుక్కల పునరావాస కేంద్రంలో చేర్చి కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేయించి రేబిస్ నివారణ టీకాలు వేయించబడునని తెలిపారు.

10న ఇందిరాపార్కు వద్ద బీసీ జనసభ

- రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్ ఆధ్వర్యంలో బీసీల సత్యాగ్రహ దీక్ష



నవతెలంగాణ-భువనగిరి

స్థానిక సంస్థలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 10న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించనున్న బీసీ జన సభను జయప్రదం చేయాలని జనసభ జిల్లా నాయకులు పుట్ట వీరేశం విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక రహదారి బంగ్లాలో బీసీ జనసభ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. ఆగస్టు 10న ఇందిరా పార్క్ దగ్గర జరగనున్న బీసీల సత్యాగ్రహ దీక్షను బీసీ కుల, బీసీ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ జిల్లా నాయకులు మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు ముదిరాజ్,గుండెబోయినా సురేష్‌యాదవ్, పోల ప్రవీణ్‌గౌడ్, పల్లెపాటి రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

వరదబాధితుల కోసం విరాళాలు సేకరణ



నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

కేరళ రాష్ట్రం వయనాడులో కొండచరియలు విరిగి వరదకు అనేకమంది ప్రాణ నష్టం జరిగిందని వారికి సహకారంగా బుధవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం కోసం విరాళాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోట రామచంద్రరెడ్డి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలోవయనాడ్‌లో కొండ ఛాయలు విరిగిపడడం వరదలు రావడంతో వైనాడు ప్రాంతంలో అనేకమంది ప్రజలు మరణించారని అదేవిధంగా తీవ్రంగా ఆస్తి నష్టం జరిగి అక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి సహకారంగా పోచంపల్లి కేంద్రంలో విరాళాలను సేకరించి కేరళ ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు మంచాల మధు నాయకులు గూడూరు కృష్ణ రెడ్డి పాల్గొన్నారు.

నేతన్నల కుటుంబాలకు అండగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య
- పలు ప్రాంతాల్లో ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

నేతన్నల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఉండగా ఉంటుందని, వారి సమస్యలను పరిష్కస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య అన్నారు. కలెక్టరేటులో చేనేత కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. 2015 ఆగష్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అగ్గిపెట్టెలో పట్టే చీరలు నేసిన నేతన్నలు పస్తులుండకూడదని అన్నారు. బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నేతన్నల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బట్టను మనిషికి ఇచ్చింది నేతన్నేనని, అలాంటి నేతన్నల బాగు కోసం రైతు భరోసా లాగా నేతన్న భరోసాకు కృషి చేస్తామని తెలిపారు. నేతన్నల ఆర్థిక స్థితిగతులు పెరిగేలా అందరూ ఆలోచించాలని, నేతపైనే వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, నేత పురాతనమైనదని, అనాది ఈ ఆచార సాంప్రదాయాలను నిలబెట్టుకుంటూ రాబోయే తరాలకు వారి కళను అందిస్తున్నారని అన్నారు.

కలెక్టరు హనుమంత్ కే జెండగే మాట్లాడుతూ చేనేత వృత్తి కాదు ఒక సంస్కృతి అని, స్వదేశీ ఉద్యమంతో ఊపందుకున్న చేనేత కళా సంస్కృతిని ఒక తరం నుండి ఇంకొక తరానికి అందిస్తూ కాపాడుతున్నారని అన్నారు. తెలంగాణలో చారిత్రకత కలిగిన ఈ జిల్లాలో పోచంపల్లి డిజైన్ ప్రసిద్ధి పొందిందని అన్నారు. ఇంత ప్రసిద్ధి పొందిన కళ కాబట్టి పోచంపల్లి చేనేత కుటుంబాలను కలవడానికి గత డిసెంబరులో రాష్ట్రపతి వచ్చారని తెలిపారు. జిల్లాలో 6672 చేనేత మగ్గాలకు, 2240 మరమగ్గాలకు జియో ట్యాగ్ చేయబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత సొసైటీల ప్రతినిధులు గర్దాసు బాలయ్య, పిల్లలమర్రి శ్రీనివాసులు, దుడుక ఉప్పలయ్య చేనేత రంగం పరిస్థితులపై మాట్లాడారు. కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేశారు. నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



రాజాపేట : భారతీయ జనతా మహిళా మోర్చా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర ఆధ్వర్యంలో బుధవారం చేనేత దినోత్సవం సందర్భంగా రఘునాథపురం గ్రామంలో పద్మశాలి భవన్లో చేనేత మహిళలకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం మాధురి మాట్లాడుతూ చేనేత కార్మికుల కష్టాలను అదేవిధంగా మన యాదాద్రి జిల్లాకు ఉన్న గొప్పతనాన్ని అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మౌనిక, రాణి, మాధవి, లక్ష్మి, వెంకటలక్ష్మి చిత్రలేఖ, రామచంద్రం, శ్రీనివాస్ నగేష్, రమేష్ గ్రామ మహిళలు పాల్గొన్నారు..

ఆలేరుటౌన్: ఆలేరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండలాల స్థాయిలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గట్టు వినీల్ పదవ తరగతి, ఎండి సమరీన్. 9వ తరగతి మండల స్థాయిలోఎన్నికై అయ్యారు. జిల్లాస్థాయిలో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా ఉపన్యాస పోటీలలో గట్టు వినీల్ ప్రథమ బహుమతి, వ్యాసరసల పోటీలలో ఎండి సమరీన్ ద్వితీయ బహుమతిని బుధవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు, కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులతో పాటు శాలువలతో సత్కారం అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి మంజుల అభినందించారు.

రాజపేట: నేత కార్మికులను ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బీసీ సంక్షేమ సంఘం నేత జూకంటి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం రాజపేట మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు సంబంధించిన త్రిఫ్టు పథకాన్ని యధావిధిగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పవర్ లూం సొసైటీ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు ఆడెపు ఆడెపు శ్రీశైలం, పద్మశాలి సంఘం నేతలు బల్ల దామోదర్, భోగ జ్ఞానేందర్, చేనేత మ్యక్స్ సొసైటీ ఉపాధ్యక్షులు సుంచు నారాయణ, పొట్ట బత్తిని నరహరి, నరేందర్, గర్దాసు శ్రీశైలం, ఆడెపు శేఖర్, ఆడెపు గణేష్, సకినాల చిరంజీవులు, ఆడెపు వెంకటేశం, సకినాల ఉపేందర్, సకినాల శ్రీనివాస్, సకినాల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: పట్టణకేంద్రంలోని క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నకొండూరు రోడ్డు చౌరస్తాలోని కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి చేనేత సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ చేనేత రంగానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లాత్ అండ్ రెడిమేడ్ అసోసియేషన్ అధ్యక్షులు జిల్లా చంద్రయ్య, ప్రధానకార్యదర్శి సుంకి గణేశ్, తడక నర్సింహా, పున్న సత్యనారాయణ, కర్నాటి శ్యామ్‌ప్రసాద్, జిల్లా బిక్షం, గోశిక పాండు, జగదీశ్, యాదగిరి, హరిశంకర్, రామకృష్ణ, రవి, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గురుకుల కొత్త నిబంధనలతో తల్లిదండ్రుల్లో ఆందోళన



నవతెలంగాణ-మోటకొండూర్

గురుకులాల్లో కొత్త నిబంధనలు తల్లిదండ్రులకు ఆందోళన కల్గిస్తున్నాయి. కొత్త నిబందనల అమలుతో తల్లితండ్రులు తమ పిల్లలను వారానికి ఒక్కసారి కూడా కలవకుండా చేస్తున్నారు. గురుకులాల్లో ఐదవ తరగతి నుండి ప్రారంభమవుతుంది. చిన్న చిన్న పిల్లలను తమ ఆర్థిక పరిస్థితుల కారణంగా గురుకులాల్లో చేర్పించి ప్రతివారం వారికి అందుబాటులో ఉంటూ పిల్లల యోగ క్షేమాలు పరిశీలిస్తుంటారు. అయితే ఇప్పుడు నెలకు ఒక్కసారి మాత్రమే పిల్లలను చూసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. గురుకులాల్లో మొదటి సంవత్సరం వచ్చే వాళ్ళు పది సంవత్సరాల వయస్సు లోపు చిన్న పిల్లలు ఉంటారు. వారికి తల్లితండ్రుల అవసరం తప్పనిసరి. ప్రతివారం పిల్లల యోగ క్షేమాలు తెలుసుకొని వాళ్ల అవసరాలు తీర్చడం ఇప్పటి వరకు జరిగేది. కానీ నెలకొకసారి మాత్రమే కలవాలనే నిబంధనతో పిల్లల తల్లితండ్రులు విసుగు చెంది పిల్లలను గురుకులాల్లో చదివించాలంటే భయపడే పరిస్థితి వస్తోంది. గురుకులాల్లో చదివే బాలికలను వారి వయసు బట్టి వారిని చాలా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉంటుంది. వాళ్ళ అవసరాలు తీర్చాల్సి ఉంటుంది. అనాలోచితంగా నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దని పిల్లల తల్లి తండ్రులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గుట్టలో నీటిఎద్దడి నివారణకు చర్యలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు తీసుకోనున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేర్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలోని గుండ్ల పల్లి, యాదగిరి పల్లిలో 38 కోట్లతో మూడు ఓహెచ్‌ఆర్ఎస్ వాటర్ ట్యాంకులను ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. యాదగిరిగుట్ట వచ్చే భక్తులకు నీటి ఇబ్బందులు లేకుండా ఈ ట్యాంకులు పనిచేస్తాయన్నారు. వాటితో పాటు స్థానికులకు కూడా నీటి ఎద్దడి ఉండదు అన్నారు. దాంతోపాటు మిషన్ భగీరథ 16 కిలోమీటర్ల నీటి లైన్ పూర్తి కోసం 210 కోట్లతో మంజురు అయ్యాయని దీంతో యారోట పట్టణంకి పుష్కలంగా నీరు వస్తుందన్నారు. ఇప్పటికే పట్టణంలో నీటి ఎదురులేకుండా చర్యలు తీసుకున్నామని



నూతనంగా అమృత్ పథకం కింద నీటి నిలువ చేసేందుకు ట్యాంకులు నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హెమేందర్ గౌడ్ ,కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి వైస్ చైర్మేన్. కాటం రాజు కౌన్సిలర్లు గౌలికర్ అరుణ రాజేష్ బూడిది సురేందర్ గుండ్లపల్లి వాణి, ముఖ్యర్ల మల్లేష్, బబ్బురి మౌనిక శ్రీధర్ ,కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య సయ్యద్ బాబా నాయకులు గుండ్లపల్లి భరత్ బంధారపు బిక్షపతి గుండు నరసింహ బిట్టు హరీష్ పాల్గొన్నారు.

దివీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో బుధవారం దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శశిధర్ వైద్యబృందం 650 మంది విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సరోజని, వైద్య సిబ్బంది డాక్టర్ సౌజన్య, సత్యనారాయణ, దివీస్ ప్రతినిధులు గోపి, సాయికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొడారి వెంకటేష్‌కు ఉత్తమ సేవారత్న పురస్కారం

నవతెలంగాణ-భువనగిరి

అమ్మా, నాన్న మరియు అన్నయ్య ఆశిస్సులతో ఎస్ఎల్‌పి సంస్థ అందించే కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాన్ని భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభలో ప్రజా యుద్ధనౌక ఏపూరి సోమన్న, ఎల్‌వి సేవా వేదిక చైర్మెన్ ఎల్.వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణిల చేతులమీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్‌పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ చైర్మన్‌లు సామ శ్రీధర్, పంజాల వెంకట్‌గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ షానూర్ బాబా, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాజీ పట్వారీకి నివాళులు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామానికి చెందిన మాజీ పట్వారి ఇండ్ల సత్తయ్య మృతదేహం వద్ద బుధవారం బీఆర్ఎస్ నాయకులు నివాళులు అర్పిస్తూ కుటుంబాన్ని పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ కుటుంబానికి మానసిక ధైర్యం అందించారు. సట్టు తిరుమలేశతో పాటు మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మాజీ ఆలేర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంటి కృష్ణ, రఘునాథపురం మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, గణేష్, చిగుళ్ల గణేష్, మంత్రాల సుమన్ ఉన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధం

నవతెలంగాణ-రాజాపేట

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిగుడిసె దగ్ధమైన ఘటన బుధవారం మండల కేంద్రంలోని బుడిగే జంగాల కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక జంగాల కాలనీలో నివాసం ఉంటున్న చింతల ఐలయ్య పూరిగుడిసె ప్రమాదవశాత్తూ విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో గుడిసెలో ఉన్న సుమారు రెండు లక్షల నగదు, ఇంట్లో ఉన్న వస్తువులు కాలిపోయాయి. ఆ సమయంలో చింతల ఐలయ్య కుటుంబం ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు పరుగులు తీశారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎస్సి నాయకులు ఎర్రగోకుల జస్వంత్ ఘటనా స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. స్వాతి చికెన్ సెంటర్ కేదారి రూ.5 వేలు, గౌటే ఫౌండేషన్ చైర్మన్ గౌటి లక్ష్మణ్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఘటనపై ఎస్సై నాగుల ఉపేందర్ దర్యాప్తు చేశారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న కీర్తిరెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తిరెడ్డి జన్మదినం సందర్భంగా భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. వారికి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ చైర్మన్ మాజీ ఎంపీపీ తోటకూర వెంకటేష్ యాదవ్ స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ పోత్తంశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, బొల్లేపల్లి అశోక్, ఎడమ పవన్, సతీష్ గౌడ్ , కాంగ్రెస్ కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ డీఐపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

షాద్‌నగర్‌లో దళిత మహిళ సునీతను దొంగతనం చేసిందన్న నేపథ్యంతో థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్ రెడ్డి పైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు బట్టు రామచంద్రయ్య సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో నిర్వహించిన దళిత ఐక్యవేదిక సమావేశంలో వారు మాట్లాడారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌లో దళిత మహిళ సునీత అనే వ్యక్తి పై దొంగతనం చేసిందని నెపంతో అర్ధరాత్రి అని చూడకుండా దళిత మహిళను పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లి థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురిచేసిన షాద్ నగర్ డిఐ రాంరెడ్డిని అతనితో పాటు కొట్టినవారందరిని వెంటనే డిస్మిస్ చేయాలని, డ్యూటీలో ఉండి డిఐకి సహకరించిన అధికారులను



సస్పెండ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఎంసీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, బర్రె సుదర్శన్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంపట్ల కృష్ణ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్, సిర్పంగా సుభాష్‌లు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి



- కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు

నవతెలంగాణ-మోటకొండూర్

యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేలా ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని గౌడ కమ్యూనిటీ హాల్లో కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరులయాది సభ సంఘం మండల అధ్యక్షులు బోడిగే బిక్షపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జయరాములు మాట్లాడారు. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయడం కోసం. ఆధునికరించడం కోసం భవిష్యత్తులో గీతా కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ సందర్భంగా గౌడ కల్లు గీత కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేసిన సిగ అంజయ్య. పోతగాని నరసయ్య. గడ్డం నరసయ్య. గుండు పెంటయ్య. కల్లూరు సత్యనారాయణ లను మండల కమిటీ తరఫున శాలువలు కప్పి సత్కరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కమిటీ నాయకులు బొడిగె బిక్షపతి. కోల కృష్ణ, తండ పాండురంగం గౌడ్, స్థానిక సొసైటీ అధ్యక్షులు గాజుల బాలరాజు, ఉపాధ్యక్షుడు లోడే ఉప్పలయ్య, కార్యదర్శి వంగాల స్వామి, మండల నాయకులు కల్లూరు సత్యం, సీస సత్యనారాయణ, పచ్చిమట్ల రమేష్, గుండ్లపల్లి శ్రీశైలం, అంతటి మధు, గుండు పెంటయ్య, గాదగాని వెంకటేష్, వీరగాని శంకరయ్య, నల్లమాసు చంద్రమౌళి, మాటూరి నారాయణ, గడ్డం నాగేశ్వర్, దూడల కొమురయ్య, తండ రాములు, లోడే మల్లేశా, బొలగాని జహంగీర్, సీసా ఇస్తారి, గడ్డం వెంకటేష్, గడ్డం జహంగీర్, గడ్డం శ్రీను, గడ్డం యాదగిరి, యాదయ్య, నాగరాజు, మల్లేష్, శెట్టయ్య పాల్గొన్నారు.

గంజాయికి బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-రామన్నపేట

విద్యను అభ్యసించే సమయంలో విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, సోషల్ మీడియాకు బానిసలై అమూల్యమైన జీవితాలను బలి చేసుకోవద్దని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య సూచించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం గంజాయి, డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థుల బాధ్యత అనే అంశంపై నాయకులు పుట్టల ఉదయ్ అధ్యక్షతన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ చదువుకునె విద్యార్థులు చదువుపై ఏకాగ్రతతో బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని ఆయన అన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యం ఏ రంగం వైపు ఉండాలో సంపూర్ణ అవగాహనతో నిర్దేశించుకోవాలని ఆయన సూచించారు. విద్యా సంస్థల్లోకి మారక ద్రవ్యాల రాకను అరికట్టాలని, విద్యా సంస్థల్లోకి మారకాద్యవ్యాల సంస్కృతిని నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటి సభ్యురాలు మెడబోయిన మమత



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులను చైతన్యం చేసేందుకు ఎస్ఎఫ్ఐ ఇలాంటి సదస్సులు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సంజీవ, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కమిటి సభ్యులు నాగటి ఉపేందర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, గట్టు నరేష్, మేకల శివ కుమార్, గొరిగె వరలక్ష్మి, పృధ్వి, నరేష్, మేకల నరేష్ పాల్గొన్నారు.

గుట్ట హుండీ నెల ఆదాయం రూ.2.66 కోట్లు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఒక్క నెల హుండీ ఆదాయం రూ.2,66,68,787 వచ్చినట్టు ఈఓ ఎ బాస్కర్ రావు తెలిపారు. గుట్ట హుండీలను మంగళవారం లెక్కించారు. ఇందులో మిశ్రమ బంగారం ఎనభై ఏడు గ్రాములు, మిశ్రమవెండి మూడు కిలోలు మూడు వందల గ్రాములు విదేశీ కరెన్సీ అమెరికా-1354 డాలర్లు ఆస్ట్రేలియా 60 డాలర్లు, యూఏఈ -50 దిరమ్స్, నేపాల్-20 రుపీస్, సౌదీ అరేబియన్-203 రియల్ సింగపూర్ -4 డాలర్స్, కువైట్ -3 దినర్, కతర్ - 102 రియల్, ఒమన్-400 బైస, శ్రీలంక-200 రూపీస్, కెనడా -170 డాలర్స్, న్యూజీలాండ్ -50 డాలర్స్, యూరోప్ -80 యూరో, కేన్య-50 శిలాంగ్స్, ఈజిప్ట్- 5 పాండ్స్ కాజాకిస్తాన్ - 20 కాజాకిస్థాని స్కాట్లాండ్-5 స్టేర్లింగ్ థాయిలాండ్-40 భట్ కంబోడియా- 10,00,000 రిఎల్ వచ్చినట్టు ఈఓ వివరించారు.

కేరళ వరద బాధితులకు విరాళాలు అందించాలి



సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

కేరళలోని వయనాడ్‌లో ఇటీవల కురిసిన వర్షాలకు చనిపోయిన, గాయపడిన, ఇండ్లు కోల్పోయిన బాధితులకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి ఆదుకోవాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా కోరారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో కేరళ బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కేరళలో కురిసిన భారీ వర్షాలతో కొండ చరియలు విరిగి వయనాడ్ నియోజకవర్గంలో అనేక మంది చనిపోయి, గాయపడి నిలువ నీడ లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక మందికి ప్రాణ నష్టం, ఆస్తినష్టం వాటిల్లిందన్నారు. బాధితులను ఆదుకోవడం కోసం ప్రతి ఒక్కరూ విరాళాలు అందించి దాతృత్వం చాటుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, నాయకులు కొంతం శ్రీనివాస్‌రెడ్డి, మాంద్ర శ్రీను, గుడ్డేటి పాపయ్య, శ్రీను, రత్నయ్య పాల్గొన్నారు.

12వ వార్డు అబివృద్ధికి సహకరించండి

- ప్రభుత్వ విప్‌ను కోరిన కౌన్సిలర్ మౌనిక శ్రీదర్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

పట్టణంలోని 12వ వార్డు అబివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను ఆ వార్డు కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీదర్‌లు కోరారు. మంగళవారం యాదగిరిగుట్ట 12వ వార్డు గణేష్ నగర్‌లోని శ్మశాన వాటిక అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి. వచ్చిన సందర్భంగా వినతి పత్రం అందచేశారు.12వ వార్డులోని సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు అంగన్వాడి స్కూల్ బిల్డింగ్, హెల్త్ సబ్ సెంటర్ బిల్డింగ్‌కు నిధులు కేటాయించాలన్నారు. గతంలోలాగే పట్టణంలో పోస్ట్ ఆఫీస్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో 12వ వార్డ్ ప్రజలు గుండ్లపల్లి శ్రీరామ్, అంకం మల్లేష్, మల్లెపల్లి బలరాం, గుండ్లపల్లి శోభ, కోమ్మగాని నరసింహ, మిరియాల కృష్ణ, కంసాని రాజేశ్వరి, స్వామి, కృష్ణ ,యాదగిరి, హరికృష్ణ, శ్రీను అంగన్వాడి టీచర్లు అంకం ఉమా, సుజాత ఆశా వర్కర్లు నిర్మల, జ్యోతి పాల్గొన్నారు.

నకిలీ గుళికలతో మోసపోవద్దు: ఏఓ

నవతెలంగాణ-రాజాపేట

మండలంలో నకిలీ గుళికల విక్రయాలు జరుగుతున్నాయని వాటిని రైతులు కొని మోసపోవద్దని వ్యవసాయ అధికారి మాధవి తెలిపారు. బుధవారం మండలంలోని పలు విక్రయ కేంద్రాలను పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. వెస్టీజ్ కంపెనీ పేరుతో అగ్రి హుమిక్ గ్రేనుల్స్ పేరుతో ప్యాకింగ్ చేసి గుళికలు ప్యాకెట్లుగా విక్రయిస్తున్నారని, అవి గుళికలు కావని ఆమె తెలిపారు. ఈ గుళికల ద్వారా కాండం తొలిచిపురుగు నివారణ జరగదన్నారు. పురుగుల నివారణ జరగకపోవడంతో పాటు రైతులు నష్టపోతారని తెలిపారు.

కార్యాలయంలో అపరిశుభ్రత పట్ల డీపీఓ ఆగ్రహం



నవతెలంగాణ-రాజాపేట

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అపరిశుభ్రత పట్ల డిపిఓ, మండల ప్రత్యేక అధికారి సునంద ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆమె మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోకి వచ్చిన వెంటనే అక్కడున్న పరిస్థితులను చూసి అసహనం చెందారు. అనంతరం రేణిగుంట, నరసాపురం గ్రామాలలో స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రోడ్ల వెంట ఇంటి ఖాళీ ప్రదేశాల్లో గ్రామస్తులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగవేణి, ఎంపీఓ ఆవుల కిషన్, రేణిగుంట నర్సాపురం గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

పాము కాటుకు రైతు మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పాము కాటుకు రైతు మృతి చెందిన ఘటన మండలంలోని గొలనుకొండ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శ్రీపతి హరీష్ కుమార్(28) తన వ్యవసాయ క్షేత్రంలో రోజువారీగా పనిచేస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. స్థానికులు గమనించి అత్యవసర చికిత్స నిమిత్తం ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అనంతరం మెరుగైన చికిత్స కొరకు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమించడంతో ఆస్పత్రి వారు చేర్చుకోకపోగా గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడికి ఇటీవల వివాహమైంది. మృతుని భార్య గర్భవతి కావడంతో కుటుంబ సభ్యులు గ్రామస్తులు శోకసముద్రంలో మునిగిపోయారు.

బెల్ట్ షాపులను మూసివేయాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



బెల్ట్‌షాపులను మూసివేయాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ డిప్యూటీ తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కోక్కోలుగా బెల్ట్ షాపులు వెలుస్తున్న చోద్యం చూస్తోందన్నారు. జాతీయ రహదారి 100 మీటర్ల దూరంలో మద్యం షాపులు నిర్వహించాలని నిబంధనలు అమలు కావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎఫ్డిడబ్లు జిల్లా అధ్యక్షులు రామంజి జ్యోతి, నాయకులు రమణ, సుకన్య పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

నవతెలంగాణ-పెద్దవూర



కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. స్వచతనం పచ్చతనం కార్యక్రమంలో భాగంగా బుధ వారం మండలంలోని నాయినవాని కుంట తండ గ్రామ పంచాయతీలో ఏపీఓ వెంకటేశ్వర్లు, కార్యదర్శి కార్తీక్ రెడ్డి ఇంటింటికి పూలు, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. ప్రతి మొక్కలను బతికించు కోవాలని పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు,పంపిణి చేసిన వారిలో ఉన్నారు.

పెండింగ్ ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- వివాదంలో ఉన్న అటవి, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ఉమ్మడి సర్వే నిర్వహించాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలు కొలిక్కి
- 26 వేల అప్లికేషన్లకు గాను, 19 వేల కు పైగా పరిష్కారం
- రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సిసిఎల్ఏ నవీన్ మిట్టల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులన్నిటి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, సిసిఎల్ ఏ నవీన్‌మిట్టల్ సూచించారు.బుధవారం అయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో రెవెన్యూ అధికారులతో ధరణిపై సమీక్ష నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం విషయమై గడిచిన రెండు నెలలు ఉన్నత స్థాయిలో 5 వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి పెండింగ్ దరఖాస్తులను ఒక కొలిక్కి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నల్గొండ జిల్లాలో గడిచిన నెలన్నర వ్యవధిలో 26,000 అప్లికేషన్లకు గాను, 19000కు పైగా దరఖాస్తులు పరిష్కరించి మంచి ప్రతిభ కనబరచ్చుడటం పట్ల ఆయన రెవెన్యూ అధికారులు,సిబ్బందిని అభినందించారు. ఇంకా పెండింగ్లో ఉన్న దరఖాస్తులన్నింటిని తక్షణమే పరిష్కరించాలని, ఇందుకు తహసిల్దారులు సమయాన్ని నిర్దేశించుకుని పరిష్కరించాలని



ఆదేశించారు. ముఖ్యంగా పెండింగ్ ఎక్కువగా ఉన్న మండలాల తహసిల్దారులు ప్రత్యేక దృష్టి నిలపాలన్నారు. 13 మండలాలలో 90 శాతం కన్నా ఎక్కువగా దరఖాస్తులు పరిష్కరించడం జరిగిందని, తక్కువ ఉన్న మండలాల తాసిల్దారులు సైతం ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు. తహసీల్దార్లు ఎప్పటికప్పుడు సమయానుకూలంగా దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలని, ఎట్టి పరిస్థితులలో పెండింగ్లో ఉంచవద్దని సూచించారు. రీ సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్(ఆర్ఎస్ ఆర్) సేత్వార్ విస్తీర్ణంలో తేడాలను సమీక్షిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నుండి ఆరు లక్షల వరకు కేసులు ఆర్ఎస్ఆర్ దాటి ఉన్నాయని, ధరణి స్పెషల్ డ్రైవ్ తర్వాత ఆర్ఎస్సార్ పరిశీలన జరిపి కేటగిరి వారిగా విభజించి వాటిని పరిష్కరించే ఏర్పాటు చేయాలన్నారు.అటవీ ,రెవిన్యూ హద్దులు, వివాదాలకు సంబంధించి వివాదం ఉన్నచోట సంయుక్త సర్వే నిర్వహించాలని ఏలాంటి సమస్యలేనివి నిజమైన వాటిని పరిష్కరించాలని ఆదేశించారు.అలాగే ధరణి పార్ట్-బిలో ఉన్న దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, ఆర్ఎస్ ఆర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. మండలానికి ఒక గ్రామాన్ని మోడల్ గా తీసుకొని తహసిల్దార్లు ఈ పని పూర్తి చేయాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ధరణి దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం వివరిస్తూ గడిచిన నెల రోజుల్లో వీలైనన్ని ఎక్కువ దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మొత్తం 26 వేల దరఖాస్తులకు గాను, ప్రస్తుతం 7000 మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, కొన్ని మండలాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేయాల్సిందని, కొన్నిచోట్ల ప్రభుత్వ భూముల సమస్య ఉందని, దామరచర్ల, అడవిదేవులపల్లి, తిరుమలగిరి సాగర్ వంటి మండలాలలో సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, అలాగే దేవాలయ భూములకు సంబంధించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాల్సి ఉందని ,సాధ్యమైనంత త్వరగా ధరణి దరఖాస్తులన్నీ పరిష్కరిస్తామని, అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సిసిఎల్ఏ రాష్ట్ర కార్యాలయాధికారి లచ్చిరెడ్డి, ధరణి రాష్ట్ర కమిటీ సభ్యులు భూమి సునీల్, డీఎఫ్ఓ రాజశేఖర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం, ఆర్డీవోలు రవి, శ్రీనివాసరావు, శ్రీరాములు, తహసిల్దార్లు సమావేశానికి హాజరయ్యారు.

జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలి

- నన్నూరి వెంకటరమణారెడ్డి
- వయనాడు వరద బాధితుల విరాళాల సేకరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కేరళ రాష్ట్రం వయనాడులో కొండ చేరియలు కూలి వరదలలో మరణించిన సంఘటన జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్రం సహాయం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణ రెడ్డి కోరారు. బుధవారం ఆ పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు తిప్పర్తి మండల కేంద్రంలో కేరళ వయనాడు బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 350 మంది మరణించడం వేలాదిమంది క్షతగాత్రులు కావడం విచారకరమన్నారు. క్షతగాత్రులను రక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బలగాలు కృషి చేస్తున్నాయన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం సర్వం కోల్పోయిన ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన మానవత్వం కలిగిన ప్రతి వ్యక్తిపై ఉందని పేర్కొన్నారు. తిప్పర్తి మండలలో అనేకమంది మానవత్వంతో విరాళాలు అందించినా వారందరికీ సిపిఎం పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మండల నాయకులు భీమగాని గణేష్, చనగోని వెంకన్న, జానకిరాములు, జంజీరాల ఉమా, శరత్, వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30లోగా సీఎంఆర్ అందించాలి

- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ప్రభుత్వం విధించిన గడువు సెప్టెంబర్ 30లోగా మిగిలిన సీఎంఆర్‌ను పూర్తిగా అందించాలని, అందుకు కావలసిన చర్యలను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్లు, డీఎస్ఓలు, డిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి 2022-23 రబి, అదేవిధంగా 2023-24 కు సంబంధించి సీఎంఆర్ డెలివరీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఫాల్టర్ గా ఉన్న రైస్ మిల్లర్ల నుండి రావాల్సిన బకాయిలను ప్రభుత్వ నిబంధనలకు లోబడి త్వరితగతిన రాబట్టాలని సూచించారు. నెల గడువులోగా రబి 2022-23 ధాన్యం సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. రాబోయే ఖరీఫ్ 2024-25 రైతుల నుండి ధాన్యసేకరణకు తగిన అన్ని ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డి ఎ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మెరుగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నవతెలంగాణ-డిండి

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని మెరుగా నిర్వహించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్-జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని బుధవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని ఇంకా మెరుగ్గుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీపడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డిండి పంచాయతీ కార్యదర్శి జంగయ్య, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు రాజేష్ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్దన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జాలే నర్సింహా రెడ్డి, తూం బుచ్చిరెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టరేట్ : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నల్లగొండ ఆర్డీఓ రవి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ మూసబ్ అహ్మద్ ఆదేశానుసారం మున్సిపల్ శాఖ సిబ్బంది బుధవారం జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో ఉన్న గుంతలను



వెట్‌మిక్స్‌తో పూడ్చారు. అదేవిధంగా పెద్ద బండ రోడ్డులో గల గుంతలను కూడా సరి చేశారు. 11వ వార్డులో మొక్కలను నాటారు. ఆర్పిరోడ్‌లో గల మేజర్ డ్రెయిన్‌లో పూడికలను తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ ఆర్పీలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలో బుధవారం ఎస్ఎం ఫ్లెక్సీ, గ్రాఫిక్స్ షాపును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, పీఏసీఎస్ చైర్మెన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, బాలేమల విద్యాసాగర్, బాల్యంల సైదులు, లింగాల నర్సిరెడ్డి, దాసరి వీరలక్ష్మి, లక్ష్మి, అండాలు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

వెంపటి గ్రామ ఆణిముత్యం యాకేష్

నవతెలంగాణ-తుంగతుర్తి



ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించడం అంత సులభతరం కాదు.కానీ నిరంతరం పుస్తకాలతో కుస్తీ పడుతూ.. పట్టుదలతో చదివితే సాధ్యం కానిది అంటూ ఉండదని నిరూపించాడు మిరియాల యాకేష్.మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన మిరియాల దేవకమ్మ-వెంకన్న దంపతుల కుమారుడు యాకేష్ బాసర లో బీటెక్ సివిల్ ఇంజనీర్ పూర్తి చేశాడు.వ్యవసాయ కుటుంబానికి చెందిన యాకేష్ ఇంటి వద్దనే ఉంటూ పద్ధతుదలతో చదివి తాజాగా టీజీపీఎస్సీ విడుదల చేసిన ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 901 ర్యాంకు సాధించి ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్) పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ లో కొలువు సాధించాడు. ఈ సందర్భంగా యాకేష్ మాట్లాడుతూ... తన తల్లిదండ్రులు తమకున్న కొద్దిపాటి వ్యవసాయం చేసుకుంటూ కూలి పనులకు వెళ్లి తనను కష్టపడి చదివించారని అన్నారు. తల్లిదండ్రులు పడ్డ కష్టాన్ని చూసి కోచింగ్ కి వెళ్లి చదువుకోలేక ఇంటి వద్దనే ఉంటూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యానని అన్నారు. టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీస్ ఉద్యోగం తో పాటు గ్రూప్-1 ప్రిలిమ్స్ , గ్రూప్-4 ఎంపిక కానున్నట్లు ధీమా వ్యక్తం చేశాడు. ఉద్యోగం సాధించడం పట్ల యాకేష్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేయగా పలువురు గ్రామస్తులు అభినందించారు.

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



విద్యను సరుకుగా మార్చిన ప్రయివేట్,కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోని, అక్రమంగా దండుకున్న ఫీజులను తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు చెల్లించి,వాటిని సీజ్ చేయాలని పీడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు డిమాండ్ చేశారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యను వ్యాపారంగా మార్చుకొని దోపిడీకి కేంద్రంగా జిల్లాను ఎంచుకున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులను,వారి తల్లిదండ్రులను ఫీజుల పేరుతో పీడిస్తున్నాయన్నారు. కనీస వసతులు కల్పించకుండా అర్హత లేని టీచర్లను పెట్టి ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నాయన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఆడుతూ చదవాల్సిన పిల్లలను పాఠశాలలో చేర్చుకుంటు చిన్నారుల భవిష్యత్తును ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కమర్షియల్ కాంప్లెక్స్, నివాస గృహాలలో చిన్న చిన్న గదుల్లో వెంటిలేషన్ లేకుండా కిడ్స్ పాఠశాలలు ఏర్పాటు చేసి చిన్నారులను బంధించి,వీరి ధన దాహానికి చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వసతులు పాటించకుండా కనీస అర్హత లేని టీచర్లతో నడుపుతున్న ప్రయివేటు , కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడి పై కలెక్టర్ విచారణ జరిపించి,అక్రమంగా దోపిడీ చేసి విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి బలవంతంగా వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లించాలి,ఈ దందాను అరికట్టి యజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ జిల్లా కన్వీనర్ మరికంటి హరీష్, నాయకులు జీ శ్యామ్, అజయ్ కుమార్, సాయి, వేల్పుల మల్లేష్ పాల్గొన్నారు.

10 నుంచి విద్య వైజ్ఞానిక శిక్షణా తరగతులు

- ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ

నవతెలంగాణ-రామన్నపేట

ఈ నెల 10, 11 తేదీలలో భువనగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించే విద్య, వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ పిలుపునిచ్చారు. గురువారం రామన్నపేట పట్టణ కేంద్రంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సమస్యలతో పాటు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగ చట్టహక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన ఆవాజ్ కమిటీ పని చేస్తుందన్నారు. శిక్షణ తరగతులను అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ మండల నాయకులు ఎండి రహీం, ఎండి జహీర్, ఎండి జానీ, ఎండి అతిక్, ఎండి మాలిక్, ఎండి సాజిద్ పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

ఎం ఈ ఎఫ్ నకిరేకల్ మండల కమిటీ ని నియోజకవర్గ అధ్యక్షులు వంటల వెంకటేశ్వర్లు, జాతీయ ఉపాధ్యక్షులు కందికంటి అంజయ్య సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు గుండ్లపల్లి నాగరాజు, గౌరవ అధ్యక్షులు కదిరే శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి ఒంటెపాక రాంబాబు, ఉపాధ్యక్షులు నకిరేకంటి కరుణాకర్ ను ఎన్నుకున్నారు కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొజ్జ వేణుగోపాల్, జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు మామిడి సైదన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వంటలు ఆనంద్ బాబు, ఉపాధ్యక్షులు ఎర్ర వెంకటనారాయణ, చింత ఎల్లయ్య, ట్రెజరర్ పండుగ వేణుగోపాల్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాటిపాముల సైదులు, డివిజన్ ట్రెజరర్ బొజ్జ శ్యామ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి గోపీనాథ్ మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘ భవనంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సంఘం మాజీ అధ్యక్షులు మూడుదుడ్ల సత్తయ్య, చిలుకూరి లక్ష్మీనరసయ్య, రావిరాల మల్లయ్య మాట్లాడారు. చేనేతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు దుస్స సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు యలగందుల కృష్ణమూర్తి, ప్రతినిధులు చిలుకూరి అంజయ్య, పెండెం రాములు, పెండేం ఆంజనేయులు, చిట్టిపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

లేబర్‌కార్డు దరఖాస్తుల సాంకేతిక సమస్య పరిష్కరించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట సహాయ కార్మిక అధికారి కార్యాలయ పరిధిలో ఉన్న లేబర్ కార్డులు నూతగా దరఖాస్తు, రెన్యువల్ చేసుకున్నా సర్వర్ లోపంతో హైదరాబాద్ సంక్షేమ బోర్డుకు పోవాల్సి వస్తుందని, సాంకేతిక సమస్యను తక్షణమే పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గొరిగె సోములు డిమాండ్ చేశారు. నాయకులు వంగాల మారయ్య అధ్యక్షతన బుధవారం సంఘం మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంకై ఎర్పాటు చేసిన లేబర్ కార్డుల చిన్న చిన్న సాంకేతిక సమస్యలకు సంక్షేమ బోర్డుకు వేళ్ళాల్సి రావడంతో అవగాహన లేని గ్రామీణ కార్మికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వంగాల మారయ్య, ఉపాధ్యక్షుడు నూనె అంజయ్య, కొల్లూరి నాగరాజు పాల్గొన్నారు.

'ఇటీవలి పద్మశాలీ కమిటీ చెల్లదు'

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన పద్మశాలి గ్రామ కమిటీ చెల్లదని ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, గౌరవ సలహాదారు తౌటం భిక్షపతిలు బుధవారం తెలిపారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో కొంగరి జానయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ పద్మశాలి సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం నిబంధనలకు విరుద్ధంగా కొందరు కలిసి నూతన గ్రామ కమిటీ వేశారని అది రద్దు చెయ్యాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం, రామన్నపేట మండల పద్మశాలి సంఘం మండల సహాయ కార్యదర్శి ఐయిటిపాముల పెద్దులు, పున్న రమేష్, రామన్నపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, పున్న నరసింహ, పున్న వెంకటేశం, అప్పం లక్ష్మీనర్సు, జేల్లా వెంకటేశ్, ఉపాధ్యక్షులు సూరపల్లి యాదగిరి, పున్న యాదగిరి, పున్న వేంకటేశం, భద్రయ్య, పున్న నరసింహ, వనం పురుషోత్తం, అంకం మురళి, తాటి భిక్షపతి, గంజి చక్రపాణి, గంజి నరసింహ పాల్గొన్నారు.

కుమారస్వామికి కళాకార్ సేవారత్న ఉత్తమ జర్నలిస్టు పురస్కారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎస్ఎల్‌పి సంస్థ అందించే కళాకార్ సేవా రత్న పురస్కారానికి ఇటీవల ఎంపికైన, ఆలేరు నవతెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని, క్రైమ్ మిర్రర్ చింతకింది వెంకటేశ్వర్లు, టీఆర్9 నుండి బైరి విశ్వనాథం, సా మాజిక సేవా కార్యకర్తగా కొడాలి వెంకటేశులు, బు ధవారం హైదరాబాద్, చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో, మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ఏపూరి సోమన్న, ఎల్‌వి సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్, సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్నారు. అవార్డుల పురస్కార కార్యక్రమంలో ఎస్ఎల్‌పి ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, ఎస్‌జెఆర్ ఫౌండేషన్ చైర్మెన్‌లు సామ శ్రీధర్, పంజాల వెంకట్ గౌడ్, తెలంగాణ మహిళా ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగపురం పద్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్ ఉన్నారు.

నాలుగు డీఏలు ప్రకటించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు జాగటి యాకయ్య

నవతెలంగాణ-రామన్నపేట



ఉద్యోగ, ఉపాధ్యాయులకు నాలుగు డీఏలు ప్రకటించాలని, సీపీఎస్ రద్దు చేయాలని టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు జాగటి యాకయ్య డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేట మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలల్లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పదోన్నతులకు బీఈడీ అర్హత ఉన్న ఉపాధ్యాయులను అనుమతించాలని జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ కోరారు. ఈ బదిలీలు పదోన్నతులు సజావుగా జరగడానికి ప్రభుత్వంతో, న్యాయ వ్యవస్థతో పలుసార్లు చర్చించి, ఒప్పించి ప్రక్రియ విజయవంతంగా పూర్తి కావడానికి వెన్నుదన్నుగా, సంధానకర్తగా నిలిచిన వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజవర్గ టీచర్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి సంఘ నాయకులు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు పల్లె మోహన్ రెడ్డి, త్రివేణి ప్రసాద్ పాల్గొన్నారు.

మా కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని తెప్పలమడుగు గ్రామానికి చెందిన తరి రమేష్ ఇల్లు మంగళవారం ప్రమాదవ శాత్తు మంటలు అంటుకొని పూర్తిగా కాలిపోయిందని, ఆదుకోవాలని తహసీల్దార్ సరోజ పావనికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఇంట్లో వంట సామగ్రి, క్వింటా బియ్యం, బట్టలు, వివిధ రకాల దస్త్రాలు, టీఎస్, 05 ఎఫ్ హెచ్ 7179 నంబర్ గల డిలీక్స్ బైక్, రెండు తులాల బంగారం, రైతు రుణ మాఫీ 75,000 రూపాయలు, ఇంకా ఇతర వస్తువులు కాలి బూడిదయ్యాయి.మొత్తం మూడు లక్షల విలువగల సామగ్రి, డబ్బులు కాలిపోయాయని తెలిపారు. .సాయంత్రం తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ అబీబ్ సంఘటనా స్థలానికి వచ్చి కాలిపోయిన ఇంటిని పరిశీలించి పంచనామా నిర్వహించారు.

హుండీల లెక్కింపు

నవతెలంగాణ-చిట్యాల



మున్సిపాలిటీ కేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో గల నాలుగు హుండీలను బుధవారం లెక్కింపు నిర్వహించారు. దేవాలయ చైర్మెన్ మారగోని ఆంజనేయులు, పాలకమండలి సభ్యులు, దేవాదాయ శాఖ పరిశీలకురాలు సుమతి పర్యవేక్షణలో జరిపిన హుండీలో 61442లు నగదు వచ్చినట్లు ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి తెలిపారు. ఈనెల 16వ తేదీ శుక్రవారం సామూహిక వరలక్ష్మి వ్రతము వైభవంగా జరగనున్నాయని, ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని, కార్యక్రమాల కరపత్రాలను ఆలయం వద్ద పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మెన్ విడుదల చేశారు. అనంతరం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి ఆహ్వాన పత్రికను అందజేసి వ్రత మహోత్సవానికి హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ

- జిల్లాలోని వికలాంగులకు తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ అద్వర్యంలో వీల్ చైర్స్ పంపిణి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని క్రిపుల్డ్ దివ్యాంగులకు తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ అద్వర్యంలో బ్రింగ్ ఎ స్మైల్ ఫౌండేషన్ సహాయం తో 28 వీల్ చైర్స్ పంపిణి చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ,తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ ముఖ్యఅతిదిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ఉన్న సమస్యలను ప్రభుత్వం త్వరగా పరిష్కరిస్తుంది అని అన్నారు. తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ ,అర్చన సురేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించటం మరియు రాబోయే రోజులో కూడా వారికీ సహాయంగా వుంటాము అని అన్నారు. దివ్యాంగులు వీల్ చైర్స్ లేక నడవ లేని స్థితిలో ఉన్న వారికీ చాలా సహాయంగా ఉపయోగపడే వీల్ చైర్స్‌ని అందించటం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవర్, టి-సిగ్గు డైరెక్టర్ అర్చన సురేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే.నరసింహ రావు, ఏవో సుదర్శన్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-చిట్యాల

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. చేవెళ్ల బహిరంగసభలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ డిక్లరేషన్ ప్రకటిస్తామని ఎస్సీ కులాలకు ఉపాధి రంగాల్లో అవకాశాలు కల్పిస్తామని చెప్పారని వీటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కృష్ణ నాయక్ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ,ప్రధాన కార్యదర్శి నకిరకంటి మొగులయ్య, మాసా శ్రీనివాస్, పెరిక మునికుమార్, కూరెళ్ల శ్రీను ,పొట్లపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరం

ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని అంగన్వాడీ సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రెండవ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆ మాట్లాడారు. పిల్లలు పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించినట్లయితే పిల్లల్లో వ్యాధి నిరధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాణి,ఏఎన్ఎం మేరీ, కోమ్ అంగన్వాడి టీచర్ బసవాపురం సునీత గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

తపాలా సేవలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఆలేరుటౌను

మండలంలోని శారాజీపేట గ్రామంలో బుధవారం తపాల శాఖ ఆధ్వర్యంలో ఆలేరు సబ్ పోస్ట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అవసరమైన పొదుపు, తపాలా బీమా, జీవిత బీమా, ప్రమాదబీమా, ఆధార్ సర్వీసెస్, కామన్ సర్వీసెస్ సెంటర్ సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఐపిపిబి మేనేజర్ నవీన్,పంచాయతీ సెక్రెటరీ స్వప్న, మెయిన్ ఓవర్సీర్ బాలకృష్ణ,బ్రాంచ్ మాస్టారు వెంకటేష్, స్థానిక ప్రజలు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రాజెక్టుల సాధన కోసం 9న జిల్లా సదస్సు

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



మునుగోడు

నవతెలంగాణ-మునుగోడు

డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుల సాధన కోసం ఈనెల 9న జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం మునుగోడు మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను వెంటనే ఆమోదించాలని, త్రాగునీరు, సాగునీరు అందించాలని కోరుతూ మునుగోడు మండల పరిధిలోనిమునుగోడు, ఊకోండి, ఇప్పర్తి, కిష్టాపురం,కొరటికల్,గూడపూర్, కల్వలపల్లి ,రాయి గూడెం వివిధ గ్రామాలలోజీపుప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం , సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని వెంటనే ఆమోదించి పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాసి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సాగర్ల మల్లేష్, ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శివరికుప్పల ముత్యాలు, చండూరు మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్,మునుగోడు టౌన్ శాఖ కార్యదర్శి యాస రాణి శ్రీను, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు వేముల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చండూరు : దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలంరాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో డిండి ఎత్తిపోతల పథకం ప్రాజెక్టులసాధన కోసం జరిగే జిల్లా సదస్సు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 9న నల్లగొండలో ప్రాజెక్టుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులో మునుగోడు దేవరకొండ ప్రాంతంలోని రైతులు ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సీనియర్ నాయకులు చిట్టి మల్ల లింగయ్య, హమాలి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను ఆమోదించి నిధులు కేటాయించాలని




చండూరు

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్

డిండి ఎత్తిపోతల పథకం డిపిఆర్ ను ఆమోదించి నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్టు శివకుమార్ పిలుపు ఇచ్చారు. బుధవారం గట్టుప్పల మండలంలోని తెరట్ పల్లి,శేరు గూడెం, కమ్మగూడెం, అంతంపేట,నామాపురం, గట్టుప్పల్, వేల్మకన్నె గ్రామాలలో ప్రచార జీపు జాత నిర్వహించి,కరపత్రం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యధిక ఫ్లోరిన్ ఈ ప్రాంతంలోనే ఉన్నదని దీనివల్ల ప్రజల తీవ్రమైన అనారోగ్యాన్ని గురవుతున్నారని అన్నారు. సాగునీరు లేకపోవడం వలన భూములు బీడులుగా మారాయని తెలిపారు. కూలీలు,ప్రజలు గ్రామాలకు గ్రామాలు వలసలు పోయే పరిస్థితి దాపురించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు, వల్లూరి శ్రీశైలం, జేరిపోతుల ధనంజయ, కర్నాటి వెంకటేశం, వావిళ్ళ నరసింహ, గిరి బిక్షం, దోటి శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను ఆమోదించి, పనులు పూర్తి చేయుటకు తగిన నిధులు కేటాయించాలని కోరుతూ ఈ నెల 9న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నల్లగొండలో జరుగు సదస్సును జయప్రదం చేయాలని ఆపార్టీ చిట్యాల రూరల్ మండల



చిట్యాల

కార్యదర్శి అర్రూరి శ్రీనివాసు, మండల కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి రైతాంగానికి పిలుపునిచ్చారు. బుధవారం ఎరపల్లి, బొంగోని చెరువు, పిట్టంపల్లి గ్రామాలలో రైతులను కలిసి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి కరపత్రాలను విడుదల చేశారు..ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు మెట్టు నరసింహ, అంతటి యాదయ్య, అంతటి నరసింహ, నల్ల బుచ్చిరెడ్డి, సామ సత్తిరెడ్డి, ఎర్ర మురళీధర్, బొల్లోజు రాజు, కొలను ప్రకాష్, బాతరాజు ఇస్తారి, మైళ్ల యాదయ్య, గోపాల్ రెడ్డి, మెట్టు చంద్రయ్య అర్రూరి శంకరయ్య, మేడి లక్ష్మయ్య అంతటి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : జిల్లాలోని ఫ్లోరైడ్ ప్రాంతాలైనటువంటి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించేటటువంటి డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అన్నారు. ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఈనెల 9న జల్లాలో జరిగేటటువంటి డిండి



ఎత్తిపోతల పథకం సదస్సును జయప్రదం చేయాలని జిల్లా సదస్సు కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే అమలు చేయాలని జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కల, చింతపల్లి లక్ష్మాపురం, శివన్నగూడెం రిజర్వార్లకు నీటిని నింపి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గం సాగునీరు అందించి సస్యశ్యామలం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల కార్యదర్శి గుడి గుండ్ల రాములు, ఎల్లయ్య, రాజయ్య పాల్గొన్నారు.

నేతన్నల కళానైపుణ్యం ఎంతో గొప్పది

- **మహిళా కమిషన్ రాష్ట్ర చైర్మెన్ నేరెళ్ల శారద**
- **ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం**



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పోగు పోగులు కలిపి వస్త్రంగా తయారు చేసే నేతన్నల కళానైపుణ్యం ఎంతో గొప్పదని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మెన్ నేరెళ్ల శారద అన్నారు. బుధవారం చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ విగ్రహం నుండి ఆచార్యకొండ లక్ష్మణ్ బాబూజీ వరకు చేనేత కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నిస్తామన్నారు. జియో ట్యాగ్ ఉన్న మహిళలకు చేనేత అనుబంధ కార్మికుల సమస్యలను తెలుసుకొని. గతంలో అందిన చేనేత త్రిఫ్ట్ పథకం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. తడక రమేష్ తడక వెంకటేశం మెరుగు శశికళ చేనేత నాయకులు మాట్లాడారు. చేనేత కార్మికులు పోరాడి సాధించుకున్న జాతీయ చేనేత బోర్డును రద్దు పరిస్థితి ఉందని, చేనేత కార్మికుల హెల్త్ ఇన్సూరెన్స్ చేనేత స్కీము ముడి సరుకులైన యారన్‌పై ఐదు శాతం, రంగులు రసాయనాలపై ఐదు లేదా 12 శాతం, జీఎస్టీ విధించి చేనేత కార్మికులకు ముడి సరుకులు అందుబాటులో లేకుండా చేసిందన్నారు. చేనేత పరిశ్రమ కార్మికులు ఉపాధి సంక్షేమ అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ నిధులు కేటాయించి చేనేత పరిశ్రమను కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత అందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి, వెల్లంకి గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి, బోగారం గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి చేనేత జెండాను ఆవిష్కరించారు. వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ను శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే ఎల్ బి టి గౌరవ అధ్యక్షులు పున్న రమేష్, పద్మశాలి సంఘం మండల గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, గౌరవ సలహాదారు తౌటం బిక్షపతి, పద్మశాలి సంఘం అధ్యక్షులు కొంగరి జానయ్య, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రచ్చ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు పున్న వెంకటేశం, అప్పం లక్ష్మీనర్సు, బోగారం సొసైటీ అధ్యక్షులు కోడి పాండురంగ, చేనేత సహకార సంఘం అధ్యక్షులు వనం పురుషోత్తం, మాజీ సర్పంచ్ చేనేత సంఘం మాజీ అధ్యక్షులు పున్న నర్సింహ, నాయకులు జేల్లా వెంకటేశ్, కైరం కొండ నాగభూషణం, పున్న వెంకటేశం, అంకెం మురళి, తాటి బిక్షపతి, మిర్యాల శంకరయ్య, రవ్వ సత్యనారాయణ, ఐటిపాముల పెద్దులు, గంజి చక్రపాణి, వనం బిక్షపతి, రాపోలు రమేష్, మహేశ్వరం అశోక్, పెండెం భావన ఋషి, రాపోలు బలరాం, జేల్లా దత్తాద్రి, వనం నరసింహ, గంజి అశోక్ తదితరులు ఉన్నారు.

అలాగే.. మండలంలోని భోగారం గ్రామానికి చెందిన చేనేత కార్మికులు గుర్రం లక్ష్మణ్ బాబు చేనేత పురస్కారానికి ఎంపికయ్యారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జడంగే, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చేనేత, జౌలి శాఖ అధికారులు లక్ష్మణ్ బాబును శాలువా కప్పి మెమెంటో ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన చేనేత కార్మికులు, చేనేత వృత్తిదారులు ఆయనను అభినందించారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- **మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**

నవతెలంగాణ-తుంగతుర్తి

నేటి పోటీ ప్రపంచంలో అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు రావడం కష్టమని, యువత స్వయం ఉపాధితో ఎదగాలని మాజీమంత్రి, కాంగ్రెస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారంనియోజకవర్గం కేంద్రంలో వెంపటి గ్రామానికి చెందిన చిర్ర నరేష్ ఏర్పాటు చేసుకున్న నూతన సనా మొబైల్ షాపును ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ... నిరుద్యోగ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,పట్టణ అధ్యక్షులు



ఉప్పుల రాంబాబు,జిల్లా నాయకులు రేతినేని శ్రీనివాసరావు, పోలేపాక రామచంద్రు, మద్ది కృష్ణమూర్తి, వెంపటి మాజీ సర్పంచ్ అబ్బగాని పద్మ సత్యనారాయణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, పెండెం రామ్మూర్తి, గంగరాజు, తునికి సాయిలు, గుండగాని అంజయ్య, పులుసు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



హరిందర్ ఆశయాలను ముందుకు తీసుకుపోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్ఎఫ్ఐ మాజీ డివిజన్ నాయకులు చల్లోజు హరిందర్ ఆశయాలను ముందుకు తీసుకపోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు కోరారు. నల్లగొండ పట్టణంలో గుండెపోటుతో మృతి చెందిన హరేందర్ మృతదేహాన్ని స్వగ్రామమైన పట్టణం పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెంకు తరలించారు. బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాగుంట నరసింహ, ఒంటెపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, గింజల లక్ష్మి, గురుజస్వరూప, భూపతి వెంకటనారాయణ, ఎస్కే అమీర్ పాషా, కనుకుంట సుధీర్ రెడ్డి, బి. ఇందిరా తదితరులు ఉన్నారు.

చల్లోజు హరిందర్ మృతికి నివాళులు

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని బాబన్ సాహెబ్ గూడెంకు చెందిన చెల్లోజు హరిందర్ గుండెపోటుతో మృతి చెందారు బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల శీను, ముజీబ్ నాయక్, తండు సైదులు, గద్దపాటి నరసింహ, భూపతి సైదులు, చింతల యాదగిరి, సింగం ధర్మయ్య, తాడూరి ముత్తయ్య సీత ముత్తయ్య కడారి శీను, చింతల కృష్ణయ్య, చెవుగోని సాయిలు పాల్గొన్నారు.

చేనేత పథకాలు కొనసాగించాలి

నవతెలంగాణ-చండూరు



గత ప్రభుత్వాలు మాదిరిగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత పథకాలు కొనసాగించాలని మాజీ ఆప్కో డైరెక్టర్ , మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. బుధవారం గట్టుపల మండల కేంద్రంలో చేనేత జాతీయ ఉత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు 11 నెలలుగా త్రిఫ్ట్ పండ్ నిధులు రావడం లేదని, 8 నెలలుగా ఆగిన చేనేత మిత్ర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిలువ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలకు ప్రభుత్వం చేనేత చీరెలను పంపిణీ చేయాలని కోరారు. యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి యువ జన సంఘం గౌరవ అధ్యక్షులు చెరిపల్లి కృష్ణ , ఉపాధ్యక్షుడు కర్నాటి వెంకటేశం, చిలుకూరి నరేందర్, చేనేత కార్మికు సంగం అధ్యక్షులు అందే రాము,పున్న ఆనంద్, రమేష్, కుకూడలా స్వామి, పులిపాటి మల్లేష్, గంజి సురేష్ కర్నాటి లింగయ్య, చేపూరి ధనంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్థల ఎంపిక జాప్యంతో కలెక్టర్ వనమాస కార్యక్రమం రద్దు

- **మండల అధికారుల తీరుపై ఆగ్రహం**

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

హరితహారంలో భాగంగా శ్రావణ వనమాస కార్యక్రమంలో మొక్కలు నాటేందుకు జిల్లా కలెక్టర్ హాజరయ్యే కార్యక్రమానికి మండల అధికారులు స్థల సేకరణ ఎంపికలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా కలెక్టర్ కార్యక్రమం రద్దయింది. శ్రావణమాసం మొదటిరోజు బుధవారం జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండలంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టేందుకు మండల స్థాయి అధికారులకు స్థల సేకరణ కార్యక్రమాన్ని అప్పగించారు. మండల పరిధిలోనీ ఏపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ వెనుక భాగంలో మొక్కలు నాటేందుకు ఎంపిక చేశారు. ఆ స్థలంలో అప్పటికి కొన్ని మొక్కలు నాటి ఉన్నందున హడావుడి గా ఓ 50 గుంతలు తీసి పెట్టినట్లు ముందుగా వచ్చిన జెడ్పి సీఈఓ అప్పారావు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన చేసి అనంతరం కలెక్టర్ కు సమాచారం ఇచ్చారు.విషయం తెలిసిన జిల్లా కలెక్టర్ మొక్కు బడిగా మొక్కలు నాటేందుకు కాదు వచ్చేది కనీసం 200మొక్కలు నాటాలని చెప్పినా మండల అధికారుల ఏర్పాట్ల నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏపూర్ వచ్చే కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. హరిత హారం కార్యక్రమం పట్ల మండల అధికారుల అలసత్వం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏపూర్ లో ఎంపీడీవో హసిం, తహసీల్దార్ వినోద్ కుమార్, ఎంఈఓ థారాసింగ్, ఏఓ దివ్య, ఏపీఓ ఈశ్వర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలి

నవతెలంగాణ-చిట్యాల



వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని రాష్ట్ర మైన్స్, జియాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేంద్రమోహన్ కోరారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో బుధవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లను పెంచకపోవడం, ఉన్న చెట్లను నరికి వేయడం వంటి కారణాలవల్ల వాతావరణ న మతుల్యాన్ని కాపాడ డం లో విఫలమవుతున్నామని, అందువల్ల పచ్చదనాన్ని కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందని ,ఇందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్రావు, డిపిఓ కే మురళి, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఎంపిఓ బి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరకప్రాయంగా గ్రామీణ రహదారులు

- **కొత్తలూరులో గుంతల మాయంగా రోడ్లు**
- **భయం భయంగా ప్రయాణం**
- **ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో సరైన రహదారులు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి. కొన్ని గ్రామాలకు సీసీరోడ్లు మంజూరై నిధుల కొరత కారణంగా ఆగిపోయాయి. మరికొన్ని గ్రామాల్లో రహదారులు వేయడానికి అనుమతులు వచ్చినా పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవ డంతో పనులు ప్రారంభం కాలేదు. పెద్దగూడెం నుంచి కొత్తలూరు ప్రధాన రహదారి గుంతలు మాయంగా మారి వర్షాలకు మోకాళ్ళ లోతు నీళ్లు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే పులిచర్ల నుంచి పోతునూరు రహదారి, పెద్దగూడెం రహదారులు నరకం చూపిస్తున్నాయి. మండలంలో పలు గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతింది. వర్షం వచ్చిందటే ఆ రహదారిలో ప్రయాణికులు భయం భయంగా వెళ్ళాల్సిన పరిస్థితి కలుగుతుంది.పెద్దగూడెం,శిరసన గండ్ల కొత్తలూరు పంచాయతీలోని గ్రామాల్లో రహదారులు అన్నీ దెబ్బతిని గుంతల మయం అయ్యాయి. ఆటోలు కూడా సరిగా ఆ గ్రామానికి వెళ్లడంలేదు. నాయిన వానికుంట నుంచి పర్వేదుల వరకు గుంతలు కంపచెట్లు పెరిగి తరచూ ప్రమాదాలు జరిగుతున్నాయి. ఈ రోడ్డు గుండా వెళ్లడానికి పాదాచారుల కూడా ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ రహదారుల్లో ప్రయాణం చేయాలంటే నరకయాతన అనుభవిస్తున్నా మని, భయందోళన చెందుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు



పెద్దగూడెం -కొత్తలూరు రహదారి

వాపోతున్నారు.ఇప్పటికైనా పాలకులు గ్రామీణ రోడ్లు మరమ్మ త్తులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పాలకులు, అధికారుల పట్టించుకోవాలి

మండలంలో రోడ్ల సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన గత పాలకులు, అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే మండలంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం తో మండలంలోని ప్రయాణికుల ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తూ.. గమ్యస్థానాలను చేరుకుంటున్నారు.ప్రస్తుత పాలకులు వర్షాకాలంలో బురదమయంగావున్న గ్రామీణ రోడ్లకు ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మండలంలోని పలు గ్రామాల్లో నూతన నిర్మించి రవాణా సౌకర్యం మెరుగు పడేలా కల్పించాలని, బీటీ రోడ్లపై క్రేజీ వీల్స్ తిరగకుండా, ప్రవేటు వాహనాదారుల దోపిడీకి అడ్డుకట్ట వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బురద, గుంతలు రోడ్డు లో నడవాలంటే భయం మేస్తుంది..
కర్నె గోవింద రెడ్డి కొత్తలూరు

పెద్దగూడెం కొత్తలూరు రహదారి 15 ఏళ్ల కింద వేశారు. ఇప్పుడు ఈ దారి మోకాలు లోతు గుంతలు ఏర్పడి వర్షాలకు మడుగులా చేరాయి. నడవాలంటే ఎక్కడ కిందపడి గాయాలు అవుతాయోనని భయం భయంగా వెళుతున్నాము. ఆటోలు పరిస్థితి మరి దారుణంగా వుంది. ఈ రోడ్డును నూతన రోడ్డు గా ఏర్పాటు చేయాలి.

నవతెలంగాణ

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

తాము నివసిస్తున్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చరణ్ అన్నారు బుధవారం మండల పరిధిలోని పెద్దనేమీలలో నిర్వహించిన స్వచ్ఛతనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ తాము నివసిస్తున్న గృహాలతో పాటు పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురికి నీరును నిల్వ ఉంచకుండా చూడాలని, కలుపు మొక్కలను తీసేసి పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు ఈగలు చేరవని వారన్నారు వర్షాకాలంలో దోమల వల్ల డెంగ్యూ ,మలేరియా ,వ్యాధులు ప్రబలుతున్నాయని వారన్నారు. పరిశుభ్రతతో అనారోగ్య బారిన పడకుండా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీ

- ఎంపీడీవో సునీత

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎర్ర పహాడ్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన నాణ్యతను ఎంపీడీవో సునీత బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం స్వచ్ఛధనం పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటి నీరు పోశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలపు సమయంలో దోమలు ఈగలు వ్యాప్తి చెందడంతో అనారోగ్యానికి బారిన పడతారని ప్రజలకు సూచించారు. తాము నివసిస్తున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సత్యావతి మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

నవతెలంగాణ-కోదాదరూరల్

కార్మికశాఖ సంక్షేమ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని బుధవారం కోరారు. ఈ మధ్యకాలంలో బదిలలో భాగంగా పట్టణంలోని కార్మిక శాఖ సంక్షేమ కార్యాలయానికి ఇన్చార్జిగా వచ్చిన శేషరత్నం జూనియర్ అసిస్టెంట్ లేబర్ అధికారిని మర్యాదపూర్వకంగా సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కలిసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సోమపంకు రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, బవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు పిల్లలమర్రి వెంకన్న, ములకలపల్లి పద్మ ,దాసరి వినాయకరావు, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

సమ్మె నోటీస్

నవతెలంగాణ-మఠంపల్లి

సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్రవ్యాప్తంగా సమ్మెలో భాగంగా ఎటువంటి సమ్మెలోకి వేలుతున్నట్టు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో సమ్మెనోటీసు అందించారు. నోటీసులు అందించిన వారిలో సీఐటీయూ జిల్లా నాయకులు సయ్యధ్ రన్మియ, గ్రామపంచాయతీ కార్మిక నాయకులు సైదా నాయక్, అంజయా, పాండు, నగాలక్ష్మి, మైసయ, నరేష్ , జోష్, కీట్టయా, వరమ్మ శ్రీను పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణ పరిధిలోని తమ్మరలో న్యూ లైఫ్ చర్చ్‌లో ఇమ్మానుయేలు మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జవ్వాజి జెస్సి కుమార్ పాములపహాడ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం బుధవారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 300 మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఎక్స్‌రే, ఇసిజి, కంటి పరీక్షలు అద్దాలు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని మెడికల్ క్యాంపు టీమ్ లీడర్ జంగా జయరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్నేహ లత, భారత్, అజయ్, మనోజ్ఞ , సంపత్ , కుసుమ, స్వామి, సమూయేలు, నరసింహ, శిరీష్, రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-కోదాదరూరల్

పట్టణంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కోదాడ ట్రాన్స్కో ఏడీఈ మెండె వెంకన్న అన్నారు. బుధవారం విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ వినియోగదారులతో వెంకటేశ్వర గ్రీన్ హెూమ్స్ కాలనీ వాసులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశం నందు తాము నివసిస్తున్న వెంకటేశ్వర గ్రీన్ హెూమ్స్ కాలనీలో లోఓల్టేజ్ సమస్య గురించి చేర్చించారు. విద్యుత్ సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేశారు. లో వొల్టేజ్ పరిష్కారానికి అదనంగా 100కేవీఏ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వేస్తాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏఈ మల్లెల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలో గల మాచారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ముదిరెడ్డి రాజేష్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మాచారం, విద్యానగర్, గుడిబండ మరియు అనిరెడ్డిగూడెం గ్రామాలలో రాజేష్ అన్న యువసేన సభ్యులు బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి తమ నాయకుడు జీవితంలో ఇంకా ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జన్మదినోత్సవ వేడుకలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో దాదాపుగా రూ.20 వేల విలువగల ప్లేట్లు, గ్లాసులను విద్యార్థులకు యువసేన సభ్యులు అందచేశారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఏ అవసరం వచ్చినా తాము ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు నకిరేకంటి రవి, రాజేషన్న యువసేన సభ్యులు భూక్య నవీన్, అనిల్, ఇటికల రాజేష్, పల్లె నాగరాజు, లొడంగి విజయ్, చక్రవర్తి, నాగు, వీరేందర్, లొడంగి వినయ్, కారింగుల లింగస్వామి, హుస్సేన్, శివ, నితిన్, నాగార్జున, శ్రవణ్, చిత్రం పవన్, సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు

- రూరల్ సీఐ రజితా రెడ్డి



నవతెలంగాణ-కోదాదరూరల్

యువత చెడు వ్యసనాల బారిన పడవద్దు అని సీఐ రజిత రెడ్డి అన్నారు. బుధవారం ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మండల పరిధిలోని గుడిబండ ప్రభుత్వ పాఠశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందం తో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం లో ఆమె మాట్లాడారు. సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కా నివారణపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన ప డొద్దు అన్నారు. గం జాయి మత్తు మందులకు సం బం ధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి స మాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ వీరప్రసాద్,నరేష్,కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో బుధవారం చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు మండలంలోని వివిధ గ్రామాల నుండి చేనేత సంఘం నాయకులు కళాకారులు సంఘాల అధ్యక్షులు, సంఘం సభ్యులు భారీగా వచ్చి ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటం లో భాగంగా ఆనాడు కోలకతా లోని టౌన్ హాల్ నందు విదేశీ వస్త్ర బహిష్కరణ స్వదేశీ వస్త్ర ధారణ అని నినాదాన్ని అందించిన రోజైనా ఆగస్టు 7ను భారత ప్రభుత్వం జాతీయ చేనేత దినోత్సవం గా ప్రకటించిందన్నారు. అదేవిధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగానికి,కార్మికుల సంక్షేమం కోసం ఉన్న పథకాలను అమలు చేసి కొత్త పథకాలు రూపొందించి చేనేత పరిశ్రమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సీనియర్ నాయకులు మహేశ్వరం జయచందర్, తిరుమలగిరి పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు తుమ్మ చంద్ర మౌళి , బీసీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు దుస్సా రామ్మూర్తి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణ చందర్ ,.తొండ గ్రామ పద్మశాలి సంఘం నాయకులు చింతకింది సోమనరాయణ , నోముల శ్రీనివాస్, వెలిశాల పద్మశాలి సంఘం ముఖ్య నాయకులు పొన్నం వెంకన్న, మిర్యాల యాదగిరి.మద్దూరి రాములు ,పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గంజి ప్రవీణ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు తుమ్మ రాజు,మాలీపురం పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు వంగరి పెద్ద సోమయ్య,వెలిశాల పద్మశాలి సంఘం అధ్యక్షులు పొన్నం సత్తయ్య, వెలిశాల ఉపాధ్యక్షులు పొన్న వెంకన్న, ముఖ్య నాయకులు వైట్ల మురళీ,తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

స్వచ్ఛదనం-పచ్ఛదనం 3వ రోజు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గూడెపుకుంట తండాలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను ఎంపిడిఓ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మురుగు కాలువలు పూడిక తీత, రోడ్లపై గుంతలను మట్టితో పూడ్చి రోలింగ్ చేయుట, తాగునీటి చేతి పంపులు, పైపైన్ల వద్ద మురుగునీరు నిలవకుండా గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన పనులను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనాన్ని ప్రతిఒక్కరూ అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బచ్చలకురి సతీష్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో ఆవు మృతి

నవతెలంగాణ-పెద్దవూర



విద్యుద్ఘాతానికి గురై పాడి ఆవు మృతి చెందిన ఘటన బుధవారం చోటు చేసుకుంది బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని నీమా నాయక్ తండా పంచాయతీ పరిధిలోని మల్ల వానికుంట తండాలో బుధవారం చోటుచేసుకుంది. తండాకు చెందిన రమావత్ సోమ్లా రోజు మాదిరిగానే వ్యవసాయ పొలం వద్ద ఆవును తన పొలంలో మేతకు వెళ్లి మేస్తుండగా, రెండు రోజుల క్రితం వచ్చిన గాలివానకు 11 కే వీ విద్యుత్ తీగలు తెగి నేలపై పడ్డాయి. విద్యుత్ సరఫరా జరుగుతుండడం వలన విద్యుత్ తీగలను గమనించకుండా వదలేయడంతో పాడి ఆవు మేత మేస్తూ అటుగా వెళ్లగా ఆవు మెడకు కరెంటు తీగ చుట్టుకొని అరస్తుండగా అది గమనించిన సోమ్లా వాటి సమీపానికి వెళ్ళబోగా విద్యుత్ ఘాతం జరుగుతుండడంతో నిలిచిపోయాడు. తన కండ్ల ముందే అవిద్యుదాఘాతంతో ఆవు విల విల లాడుతూ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. చనిపోయిన ఆవు విలువ సుమారు 60 వేల వరకు ఉంటుందని, తెలిపారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితుడు వాపోతున్నాడు.

రెవెన్యూ అధికారులకు సన్మానం

నవతెలంగాణ-మునగాల

ఇటీవల బదిలీపై వెళ్ళిన మండల రెవిన్యూ అధికారులను బుధవారం కార్యాలయంలో పలువురు పూలమాలలతో సన్మానించారు. బదిలీ అయిన సీనియర్ అసి స్టెంట్ సంజీవరావు, జూనియర్ అసిస్టెంట్ శంకర్ నాయక్, ఎంఆ ర్ఐ గవ్వా రాధా రెడ్డి, సర్వేయర్ సరితల సేవలను కొనియాడారు తమకు సంహరించిన మండల ప్ర జైలుకు కృతజ్ఞతలు తెలిపారు.

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి

నవతెలంగాణ-చింతలపాలెం

వర్షపు నీరు గుంటల్లో నిల్వ ఉండకుండా చూడాలని మండల ప్రత్యేక పంచాయతీ అధికారి భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం, పచ్ఛదనం కార్యక్రమంలో బాగంగా కాలువలు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాలు గుంతలు పూడ్చుట పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అన్ని వర్షపు నీటి కాలువలను శుభ్రపరచడం, నీటి నిల్వను నివారించడానికిగాను మట్టి కాలువలను త్రవ్వడం ద్వారా అన్నీ మురికి కాలువలను, లోతట్టు ప్రాంతాలను పూడ్చడం, నిల్వ ఉన్న నీటిని బయటకు తోడించడం, రాళ్ళతో తడి మిశ్రమంతో గుంతలను పూడ్చి, రహదారి నిర్మాణాలు చేపట్టడం, ఒహెచ్ఆర్ఎస్ ట్యాంకులు, చేతిపంపుల మొదలగు ప్రదేశాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకి పంపివేయడం సాధ్యం కాని పరిస్థితుల్లో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, ప్రజా సంస్థలు, ప్రజా స్థలాలను ప్రదేశాలను శుభ్రపరచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పులిచింతలకు కొనసాగుతున్న నీటి ప్రవాహం

నవతెలంగాణ-చింతలపాలెం

పులిచింతల ప్రాజెక్టుకి నీటి ప్రవాహం కొనసాగుతోంది. పులిచింతల ప్రాజెక్టు నాగార్జున సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో పులిచింతల ప్రాజెక్టు ఇంకా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. ప్రాజెక్టుకి 2,56,378, క్యూసెక్కుల నీరు రాగా, ప్రాజెక్టు అధికారులు 6 రేడియల్ గేట్లను 2.5 మీటర్ల ఎత్తి, 2,88,743 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. పూర్తి స్థాయి నీటి మట్టం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 36.78 టీఎంసీల గా ఉంది. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులకు గాను 168.86 అడుగుల నీటి మట్టం ఉందని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా పులిచింతల జెన్కో నుండి రెండు యూనిట్ల ద్వార 40 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఎస్ఈ దేశ్య నాయక్ అన్నారు. మరో రెండు యూనిట్లు ట్రయల్ రన్ ఉన్నాయని, విద్యుత్ ఉత్పాదనా కోసం 10000 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నారని అన్నారు.

చిన్నారులకు అన్న ప్రాసన

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని చలకుర్తి సెక్టార్ చింతపల్లి తండాలో బుధవారం చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ జాటావత్ జ్యోతి కృష్ణ, అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు చలకుర్తి సెక్టార్ సూపర్వైజర్, గౌసియా బేగం మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవ రెడ్డి పాల్గొని చిన్నారులకు అన్న ప్రాసన చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం సరఫరా చేసే బాలా బాలామృతం, గుడ్లు, పాలు పంపిణీ చేయాలని, పోషక లోపం కలిగిన చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి ఎత్తు, బరువు లో మార్పు వచ్చే విధంగా కృషి చేయాలని, నెలనెల వారి ప్రగతిని పోషణ అప్‌లో నమోదు చేయాలని సూచించారు. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారుల హాజరు, రికార్డుల నిర్వహణ, అంగన్వాడి టీచర్ నీలా పని తీరును వారు అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ఆయాతో పాటు గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఢిల్లీ లో నిర్వహించే సామాజిక చైతన్య దీక్షలు విజయవంతం చేయండి

నవతెలంగాణ-శాలిగౌరారం



వర్గీకరణ కు వ్యతిరేకంగా, పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ జంతర్ మంతర్ వద్ద ఈ నెల 8,9 తేదీలలో సామాజిక చైతన్య దీక్షలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం శాలిగౌరారం లో మాల మహానాడు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలమహానాడు జాతీయ సభ్యురాలు కోతి ఇందిరా కృపాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని, దళిత విభజన ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు మక్క బుచ్చరాములు వల్లమల్ల పెద్ద సైదులు, పట్టేటి రాములు, పట్టేటి కృష్ణకాంత్, కోతి కృపాకర్ మక్క సంపత్ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల పట్టణ కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులు తోటి విద్యార్థికి ఆపద సమయంలో ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బి గౌతమ్ ఏడవ తరగతి చదువుతున్నాడు గత నెలలో విద్యార్థి తల్లికి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం అధిక మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని, ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఉపాధ్యాయుల సహకారంతో తోటి స్నేహితునికి పాఠశాలలో ఉన్న విద్యార్థులు అందరూ కలిసి రూ.44500 ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి. మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తోచిన సహాయం చేయటం ద్వారా విద్యార్థులలో సమాజంపై అవగాహన కలుగుతుందని, ప్రతి ఒక్కరు సేవా భావంతో ఉండాలని, అలా చేయడంవల్ల స్నేహభావం పెంపొందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, ఏ ఓ పోల గోవర్ధన్, విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

కెమికల్ పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

ఆరెగూడెంగ్రామ పరిధిలో కాలుష్యం వెదజల్లే కెమికల్ పరిశ్రమల యజమానులపై తగిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘం చిట్యాల మండల అధ్యక్షులు లడే రాములు బుధవారం పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపల్ చీఫ్ సెక్రటరీ సురేందర్ మోహన్, జాయింట్ కలెక్టర్ పూర్ణ చందర్ రావు లకు వినతి పత్రం అందజేశారు.ఆరెగూడెం, పెద్దకాపర్తి, పిట్టంపల్లి గ్రామాలలో నెలకొల్పిన దశమి, శ్రీలక్ష్మి, డి యస్ యస్ వంటి పరిశ్రమల రసాయనాల వల్ల కాలుష్యం, దుర్వాసనలు వస్తూ ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నివారణ చర్యలు చేపట్టాలని ఎన్నిసార్లు చెప్పినా, పరిశ్రమల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. భవిష్యత్‌లో రాజకీయాలకు అతీతంగా ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామ అఖిల పక్ష నాయకులు నంద్యాల శ్రీను, రాచమళ్ళ జానయ్య, నాగంపల్లి శ్యామ్, కిశోర్, మురాల లింగస్వామి, కొలను లింగారెడ్డి, దొడ్డి నర్సింహా, వినయ్, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఎండి యూసుఫ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఎండి.యూసుఫ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఆ అసోసియేషన్ నూతన కార్యవర్గం నియామకంలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎండి యూసుఫ్ మాట్లాడుతూ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానన్నారు. అసోసియేషన్ బలోపేతంకు పాటుపడతానన్నారు. అదేవిధంగా జిల్లా కార్యవర్గ సభ్యులుగా పట్టణానికి చెందిన బొంగరాల శ్రీనివాసులు ఎన్నుకున్నారు. తమకు జిల్లా కార్యవర్గంలోకి తీసుకున్నందుకు జిల్లాలోని ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లకు అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఓ

పోస్టల్ పథకాలు ఎంతో మేలు

- పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ బుచ్చిబాబు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కేంద్ర ప్రభుత్వం పోస్టల్ శాఖ ద్వారా ప్రవేశపెడుతున్న పథకాలతో ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని సూర్యాపేట ఈస్ట్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ ఎం బుచ్చిబాబు అన్నారు. మండల కేంద్రంలోని బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో బుధవారం నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తపాలా శాఖ అందిస్తున్న పలు రకాల సేవలను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఇతర కంపెనీలు, ప్రభుత్వ సంస్థల కంటే, పోస్ట్ ఆఫీస్ లో అందించే పథకాల ద్వారా అధిక వడ్డీ లభిస్తుందని అన్నారు. అదేవిధంగా పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ద్వారా వినియోగదారునికి రక్షణ కాకుండా అధిక బోనస్ కూడా లభిస్తుందని తెలిపారు. అప్పుడే పుట్టిన వయసు వారి నుండి వృద్ధుల వరకు పోస్టల్ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. పోస్టల్ పథకాలపై గ్రామీణ తపాలా ఉద్యోగులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వర్సర్లు అప్పయ్య ఆంజనేయులు, బిపియమ్‌లు కోటేశ్వరరావు, సాంబయ్య భరత్, వంశీ, చందన, చేతన, సత్యవతి, రీతుశ్రీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వెలగని వీధి దీపాలు

- వెలిగేది ఎప్పుడో, ఆరేది ఎప్పుడో ఎవరికీ తెలియని వైనం
- కొన్ని చోట్ల పట్టపగలే వీధి దీపాలు జిగేల్ మంటు వెలుగులు
- పట్టించుకోని ప్రత్యేకాధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని గ్రామాల్లో వీధి దీపాలు లేక గాడాంధకారం అలముకొని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు వెలగక పోవడంతో పలు గ్రామాల్లోని వార్డుల్లో చిమ్మచీకట్లు అల ముకుంటున్నాయి. గత ఆరు నెలలుగా ప్రజలను ఈ సమస్య పట్టిపీడిస్తున్నా ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ, అధికారులకు పట్టడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా వీధులలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఫలితంగా వీధిలైట్లు ఎప్పుడు వెలుగుతాయో, ఎప్పుడు ఆరిపోతాయో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అయిదు ఆరు నెలల పాటు లైట్లు వెలగక వీధుల, వార్డుల ప్రజలు అంధకారంలో ఉంటు, ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పట్ట పగలే వీధి దీపాలు జిగేల్ మంటు వెలుగులు..

ప్రత్యేక అధికారుల, గ్రామపంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లోపం కారణంగా పట్టపగలే వీధి దీపాలు జిగేల్ మంటు వెలుగుతూ వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృథా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధిదీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. మండలంలో చాలా గ్రామాల్లో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతుండడంతో వందలాది యూనిట్లు విద్యుత్ వృథా అవుతున్నది. ప్రత్యేక లైన్లు ఆన్‌ఆఫ్ స్విచ్‌లను, ఎమ్సిబిలను ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారం అవుతుంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ను అందించడానికి వేల కోట్ల వెచ్చిస్తున్నా విద్యుత్‌ను ఆదా చేయాల్సిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పంచాయతీ ఆదాయం, జనాభా మేరకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయగా రాత్రి పూట ఆన్ చేసి ఉదయం పూట ఆఫ్ చేయాలి. కానీ అలా జరగడం లేదు. అధికారులు స్పందించి గ్రామాలలో వీధిలైట్లకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేసి ఆన్‌ఆఫ్ స్విచ్‌లను, ఎమ్సిబిలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు: ఉప్పలపాటి నరేష్-చింతలపాలెం

గత నాలుగు నెలల నుంచి వీధి దీపాలు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో సరిగా కనపడక ప్రమాదాల బారిన ప డు తు న్నా రు. నివాసముంటున్న ప్రాంతంలో వర్షాలకు బయటకు వెళ్లాలంటే విష పురుగులతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అని బిక్కు బిక్కు మంటూ చీకటిలో బయటకు రావాల్సి వస్తోంది. దీనిపై గ్రామపంచాయతీ వారికి ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదు.

ఆనాఫ్ స్విచ్‌లు, ఎమ్సిబీలు ఏర్పాటు చేస్తాం: ఎంపీడీఓ పవన్ కుమార్



మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో వీధి దీపాలు తొందరగానే ఏర్పాటు చేస్తామని, వీధి దీపాలకి ఆన్ ఆఫ్ స్విచ్‌లను, ఎమ్సిబీ ఏర్పాటు చేస్తామనీ అన్నారు. 60 శాతం గ్రామాల్లోని వీధి దీపాలు పని చేస్తున్నాయని, 40 శాతం త్వరలో పూర్తి చేస్తామని, కొన్ని గ్రామాలలో నిధులు లేక వీధి దీపాలు ఏర్పాటు చేయలేక పోయారని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పాతస్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసే పనులు ప్రారంభమయ్యాయని అన్నారు.

రేపు శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-ఆలేరుటౌను

ఈ నెల 9న శుక్రవారం ఉదయం 9 గంటల 5 నిమిషాలకు కైలాసపురంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని, భక్తుల అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని, శ్రీ రేణుక వాసవి బసవ లింగేశ్వర దేవాలయ నిర్వాహకులు, డాక్టర్ వంగపల్లి ఆంజనేయస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు చిక్క శ్రీశైలం, డాక్టర్ దయాకర్, వైశాలి సంఘం ఆలేరు పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, ఐవిఎఫ్ జిల్లా వాణిజ్య కమిటీ అధ్యక్షులు, కుకుటం చంద్రశేఖర్, మాజీ గ్రంథాలయాల డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, దనలక్ష్మీ స్టీల్ ప్రొప్రైటర్ మురారిశెట్టి చంద్రమౌళి కవిత, భువనగిరి ఐవీఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరి రమేష్,వాసవి క్లబ్ అధ్యక్షులు ఆకుల రమేష్, ఆడెపు కిష్టయ్య, అమర ప్రభాకర్, విద్యాల విశ్వనాథము, జూకంటి ఉపేందర్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రెండవ రోజూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

నవతెలంగాణ-హుజూర్ నగర్

జనగామ జిల్లా కేంద్రంలో టౌన్ పోలీస్ స్టేషన్లో న్యాయవాద దంపతులు అమృతరావ్ కవితపై పోలీసులు చేయి చేసుకోవటానికి నిరసనగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు రెండవ రోజు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ చట్టాన్ని రక్షించాల్సిన పోలీసులు న్యాయవాదులపై చేయి చేసుకోవడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనకు కారణమైన సీఐని వెంటనే సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి శ్యాం కుమార్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్కు న్యాయవాదులు వినతిపత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు అంబటి శ్రీనివాస్ రెడ్డి జక్కుల నాగేశ్వరరావు సిహెచ్ యాదగిరి వట్టికూటి అంజయ్య ధూళిపాల శ్రీనివాసరావు చక్రాల వెంకటేశ్వర్లు మీసాల అంజయ్య ప్రవీణ్ ఎం గోపీనాథ్ శంకర్ నాయక్ కొట్టు సురేష్ తదితరులు పాల్గొన్నారు.